ఆయుర్వేదాచార్య
విద్వాన్ సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
"సిద్ధమకరధ్వజ"
బంగారు భస్మ విడిగా యివ్వబడును
తులం 1 కి రు 60-0-0
అన్ని ఆయుర్వేదౌషధములు దొరకును
క్యాటలాగు వుచితం
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు

ఆంధ్రపత్రిక.

మహాచందనాది తైలము,
తలనొప్పి, శిరశ్శూల, కండ్లఎరుపు
పోగొట్టి మెదడకు చల్లదనము నిచ్చును
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు ఏలూరు.

The Andhra Patrika, Madras. } Regd No 1118, Vol 33 SATURDAY 30th November 1946 No, 204 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao

అట్లీ విజ్ఞప్తి ఫలితంగా లండన్ సభకు హాజరు కావడానికి

నెహ్రూ ప్రభృతుల నిర్ణయం

కాంగ్రెస్ కోరిన హామీ ఇవ్వడానికి బ్రిటిష్ ప్రధాని సంసిద్ధత





జవహరలాల్, సర్దార్ బల్దేవ్ సింగ్‌గార్ల లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబరు 29: లండన్ సమావేశంలో పాల్గొనడానికి కాంగ్రెస్ సమ్మతించినది.

కాంగ్రెస్ తరఫున పండిట్ నెహ్రూ, సిక్కుప్రతినిధిగా సర్దార్ బల్దేవ్‌సింగ్‌గార్లు శనివారం వైస్రాయి వెంట ఢిల్లీ నుంచి బయలుదేరుతారు.

బ్రిటిషుప్రధాని అట్లీగారికి పండిత జవహరులాలు నెహ్రూగారికి నడుమ నడచిన ఉత్తర ప్రత్యుత్తర ఫలితముగా లండను సభకు వెళ్లకూడదను నిర్ణయమును కాంగ్రెసువారు మార్చుకొనిరని తెలియుచున్నది. కాంగ్రెసు తరఫున పండిత నెహ్రూగారు ప్రతినిధిగా వెళ్లుటకు నిర్ణయింపబడినది.

ఈ నిర్ణయమును పురస్కరించుకొని సర్దార్ బలిదేవుసింగుగారు కూడా లండనుసభకువెళ్ల నిర్ణయించుకున్నారు.

పూర్వపు ఏర్పాటులను అనుసరించి ముస్లింలీగ్ ప్రతినిధి లియాఖత్ ఆలీఖాన్ వైస్రాయివెంట బయల్దేరుతాడు.

జిన్నాగారు వీరిని కరాచీలో కలుసుకుంటారు.

కాంగ్రెస్, సిక్కు, లీగ్ ప్రతినిధులూ, వైస్రాయి, ఇతర కార్యదర్శులూ అంతా చేరి వన్నెండుమంది ఉంటారు. జిన్నాగారు ఒకరిద్దరు కార్యదర్శులతో వీరిని కరాచీలో కలుసుకుంటారు.

వైస్రాయి వేవెల్

డిసెంబరు 3 న లండన్ సమావేశం ప్రారంభం

ముందుగా వైస్రాయితో అట్లీ, లారెన్స్ భారతసమస్యను చర్చిస్తారు

సర్ స్టాఫర్డ్‌క్రిప్స్, అలెగ్జాండర్‌లుకూడా సంప్రతింపులలో పాల్గొనవచ్చు

లండన్, నవంబరు 28 రాజ్యాంగ పరిషత్తు సమావేశమై చర్చలు జరపడానికి బ్రిటిషుప్రభుత్వం ఏర్పాటుచేసిన సమావేశానికి ముస్లిం లీగు ప్రతినిధులు హాజరవుతారని వైస్రాయి లార్డు వేవెల్‌నుంచి బ్రిటిష్ ప్రభుత్వానికి వర్తమానం వచ్చింది.

వైస్రాయి ముస్లిలీగు ప్రతినిధులు జిన్నా, లియాఖత్ ఆలీఖాన్‌గార్లతో సోమవారం మధ్యాహ్నం లండన్ చేరుతారని కూడా ఈ వర్తమానంవల్ల తెలుస్తూ ఉన్నది

లండన్ సమావేశానికి కార్యక్రమం ఇంకవరకూ నిర్ణయం కాలేదు ఏర్పాట్లు పూర్తికాలేదు కూడా కాని వీరు సంప్రతింపులు సోమవారం సాయంత్రంగానీ, మంగళవారం ఉదయంగానీ ప్రారంభింపవచ్చును

అసలు సమావేశం ప్రారంభించడానికి ముందుగా బ్రిటిష్‌ప్రధాని, అట్లీ, ఇండియా కార్యదర్శి లార్డు పెథిక్ లారెన్స్ రాజప్రతినిధి లార్డు వేవల్ ప్రస్తుత పరిస్థితులచర్చిస్తారు

సమావేశం కొంత సాగింతరువాత వాణిజ్య శాఖాధ్యక్షుడు సర్ స్టాఫర్డ్ క్రిప్స్, రక్షణ శాఖామంత్రి ఎ. వి. అలెగ్జాండర్ కూడా సంప్రతింపులలో పాల్గొనవచ్చునని రాయిటర్ రాజకీయవిలేఖరి ఫ్రేజరు వైటన్ వ్రాస్తున్నాడు

రౌండ్‌టేబిల్ సమావేశం మంగళవారం ఉదయంలోగా ప్రారంభంఅయ్యే అవకాశం ఏమీలేదు

ప్రస్తుత సంప్రతింపులు ముఖ్యంగా కాంగ్రెస్-ముస్లింలీగ్ వివాదాలను తొలగించడానికే ఉద్దేశితమైనవని అధికార వర్గాల్లో విచారించగా తెలుస్తున్నది.

రాజ్యాంగ పరిషత్తు సమావేశాన్ని వాయిదా వేయడానికే ఈ లండన్ సమావేశం ఏర్పాటైనట్లుగా భారతదేశంలో ప్రబలిన అపోహలను బ్రిటిషు ప్రభుత్వాధికారులు అలక్ష్యం చేయలేదు రాజ్యాంగ పరిషత్తు సమావేశాన్ని వాయిదా వేయడానికి బ్రిటిషు ప్రభుత్వం ఏదోసాకు వెదుకుతూఉన్నట్లు సందేహించడాని కింతవరకూ ఆధారాలేమీ కన్పించడంలేదు.

రాజ్యాంగ రచనా కార్యక్రమం మొదట అనుకున్న ప్రకారం జరగాలనే కాంగ్రెసు వాదాన్ని ఎవ్వరూ ఖండించడంలేదు. వాయిదాకు సబబైనదే అనికూడా అంటున్నారు. కాని గత రెండురోజుల్లోనూ విపరీతవేగంతో సంఘటనలు జరుగుతూ ఉన్నందున అనుమానాలు ప్రబలడానికి అస్కారం ఉందని అధికారవర్గాలు అభిప్రాయపడుతూ ఉన్నారు.

లండన్ సమావేశం గురించి బ్రిటిషు పత్రికలు అన్నీ వ్యాఖ్యానించినవి. కాంగ్రెసు ప్రతినిధులు హాజరుకాకపోవడం శోచనీయం అని న్యూస్ క్రానికల్ పత్రిక వ్రాసింది.

ఇటీవల పండిట్ నెహ్రూ ప్రతిష్ఠ బాగా హెచ్చిందనీ, ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో ఆయన సహాయనిరాకరణ విధానం అనుసరించడం అవివేకం అనీ ఈపత్రిక హెచ్చరించింది.

లండన్ సమావేశానికి పండిట్ నెహ్రూ హాజరుకానిపక్షంలో బ్రిటిష్‌వారు ముస్లిం సహకారాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నారని ప్రపంచం అపార్థం చేసుకుంటుందనీ, వాస్తవానికి అదికాదనీ, అలాంటప్పుడూ ఆ అభిప్రాయం ప్రబలడం చాలా ప్రమాదకరమనీ ఈపత్రిక హెచ్చరించింది.

ఈజిప్టునుండి బ్రిటిష్ సేనల ఉపసంహరణకు రెండేళ్ల వ్యవధి

రాయబారాల షరతులను సమర్థిస్తూ ప్రధాని సిద్కీ పాషా లేఖ

కైరో, నవంబరు 28: "ఈజిప్టునుండి బ్రిటిషుసైన్యం నిర్గమించడానికి, కొంత వ్యవధినిస్తూ ఆంగ్లో ఈజిప్షియన్ సంధి ఒడంబడికలో అవకాశం కల్పించబడింది. ఇరతరోట్ల సైనిక శిబిరాలను నిర్మించుకొని తమ సైన్యాల నుపసంహరించుకొనడానికి చాలాస్వాధీకారాలని బ్రిటిషువారు ఒత్తిడి చేయడం మూలంగానే యీ అవకాశం కల్పింపబడింది. అదిగాక ఈజిప్షియన్ సైనికనిపుణులు, బ్రిటిషుసైన్యాలు పూర్తిగా ఈజిప్టునుండి ఉపసంహరించబడడానికి రెండు సంవత్సరాల గడువు సరిపోకపోవచ్చును. బ్రిటిషువారు అదనంగా యింకొక తొమ్మిది మాసాల గడువు కోరారు." అని ఈజిప్టు ప్రధాని సిద్కీపాషా 'అల్ అహ్రామ్' అనే ఈజిప్టు వార్తా పత్రికకు వ్రాసిన లేఖలో ప్రకటించాడు. నూతన ఆంగ్లో - ఈజిప్షియన్ మైత్రి ఒడంబడికలోని షరతులను, యీయన లేఖలో సమర్థించాడు.

"ఇరేళ్ల నేను లండను వెళ్లి బ్రిటిషు ప్రభుత్వంతో జరిపిన సమావేశాల ఫలితముగా నేను తీసుకొని వచ్చిన, యీ ఆంగ్లో యీజిప్షియను సంధి ముసాయిదాను మీరు తిరస్కరించే పక్షంలో, ఈజిప్టు జాతీయ కోర్కెలు

(2-వ పేజి చూడుడు)

సంప్రతింపులలో పాల్గొన సర్దార్ పటేల్ నిరాకరణ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, నవంబరు 28: ఇక్కడి రాజకీయవాతావరణం క్షణక్షణం మార్పుచెందుతూఉంది. ఇవాళ ఉదయంవరకూ కాంగ్రెస్ ప్రతినిధులు లండన్ సమావేశానికి వెళ్లరనే అందరూ అనుకున్నారు. కాని ఈ సాయంత్రం కాంగ్రెస్ తరఫున పండిట్ జవహరలాల్ నెహ్రూ, సిక్కుప్రతినిధిగా సర్దార్ బల్దేవ్‌సింగ్ హాజరవుతారని రూఢిగా తెలుస్తున్నది.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ మాత్రం లండన్ సమావేశానికి హాజరు కానని ఖండితంగా చెప్పివేశారని అనుకుంటున్నారు.

ఆఖరుక్షణంలో ఈ విధంగా కాంగ్రెస్ నిర్ణయం మారిపోవడానికి కారణాలు లేకపోలేదు. బ్రిటిష్‌ప్రధాని మేజర్ క్లెమెంట్ అట్లీ పండిట్ నెహ్రూకు, ప్రత్యేకం ఒక విజ్ఞాపన చేశాడు. బ్రిటిష్‌మంత్రిత్రయపథకాన్ని మార్చే ఉద్దేశంలేదనీ, లండన్ సమావేశం అందు నిమిత్తంకాదనీ, రాజ్యాంగపరిషత్తుసమావేశాన్ని వాయిదావేసేఆలోచన తమకు లేదనీ, బ్రిటిష్‌ప్రధాని హామీఇచ్చినట్లుకూడా తెలుస్తున్నది

కేంద్రప్రభుత్వంలోని కాంగ్రెసువర్గం ఈరోజు అంతా అట్లీ విజ్ఞాపననే చర్చించినట్లు తెలుస్తున్నది. ఎక్కువమంది లండన్ సమావేశానికి వెళ్లడమే మంచిదనే అభిప్రాయం కలిగిఉన్నారని కూడా అభిజ్ఞవర్గాల్లో విచారించగా తెలుస్తున్నది. కాని బ్రిటిష్‌ప్రభుత్వము ముందుగా కొన్నివిషయాలను స్పష్టంచేయాలని వీరుకోరినట్లూ, ఆ విషయమై అట్లీ సమాధానమును నిరీక్షిస్తున్నట్లూ కొందరంటున్నారు.

కాంగ్రెస్‌నాయకులు లండన్ సమావేశానికి హాజరుకావడమే తటస్థిస్తే రాజ్యాంగపరిషత్తు సమావేశం వాయిదా పడకతప్పదు, అని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతూ ఉన్నారు.

కాంగ్రెస్ కొత్తకార్యవర్గం

రాష్ట్రపతి ఆచార్య కృపలానీ ప్రకటన

పండిట్ పంత్, డాక్టర్ పట్టాభిగార్లను చేర్చకుండుటకు కారణాల వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 28: కాంగ్రెసు కొత్త వర్కింగు కమిటికి ఈ దినకవారు సభ్యులు అని ఆచార్య జె. బి కృపలాని ప్రకటించినాడు. (1) మౌలానా అబుల్ కలాం ఆజాద్, (2) శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ, (3) శ్రీ వల్లభభాయి పటేలు, (4) శ్రీమతి సరోజినీనాయుడు, (5) శ్రీ రాజేంద్రప్రసాద్, (6) ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, (7) శ్రీ శరత్ చంద్రబోసు, (8) శ్రీ రాజగోపాలాచారి, (9) శ్రీ శంకరరావు దేవు, (10) శ్రీమతి కమలాదేవి, (11) రాఫీ అహమ్మద్ కిద్వాయి, (12) శ్రీ జయప్రకాశ నారాయణ, (13) శ్రీ ప్రతాపసింగు, (14) శ్రీ జగల్ కిశోరు. ఈ వర్కింగు కమిటికి శ్రీ శంకరరావు దేవు శ్రీ జగల్ కిశోరులు సాధారణ కార్యదర్శులుగా పని చేస్తారు. శ్రీ వల్లభాయి పటేలు యథాప్రకారము కోశాధ్యక్షుడుగా పనిచేస్తాడు. ఈ సందర్భములో ఆచార్య కృపలాని ఈ విధముగా ప్రకటనము చేసినాడు. "సంప్రదాయము ప్రకారము వర్కింగు కమిటి సభ్యుల పేర్లను నేను ఏ. ఐ. సి సి. సమావేశములో నవంబరు 25 వ తేదీన ప్రకటించి ఉండవలసింది. అట్లా చేయలేక పోయినందుకు నేను విచారపడుతున్నాను. ఇందుకు కారణము అందరికీ తెలిసిన విషయమే. నాకు పూర్వము అధ్యక్షుడుగా ఉన్న ఆయన సభ్యులను నిర్ణయించడములో చాలా కష్టపడ్డాను అన్నాడు ఇప్పుడు నేను ఆపని చేయడానికి మరింతకష్టపడ్డాను ఈపనిలో నా పూర్వులకు గాంధీజీ సలహా చెప్పడము దారిమాపించడము జరుగుతూఉండేది ఆయన ఇప్పుడు ఇక్కడలేనందువల్ల నాకు ఆ భాగ్యము లభించలేదు పయిగా పూర్వపు అధ్యక్షుడు శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ వర్కింగుకమిటిలో కొత్తవారిని చేర్చినాడు. జవాహర్‌లాల్ మహానాయకుడు ఆయన ఉపదేశించగలడ దారిమాపించగలడు. ఆయన వ్యక్తి ఆయన హుందా అటువంటిది. సహచరుల బాధ్యతా భారాన్ని ఆయన భుజాస్కంధాలమీద మోయగలడు. అవసరమువస్తే ఒంటరిగా నిలవగలడు. ఆయన ఇటీవల చేసిన పనిని పొడుచేయడము నాపని కాదు. అందువల్ల సభ్యులను నిర్ణయించడములో నేను చాలా తక్కువ మార్పు చేసినాను.

కేంద్రములో కానీ రాష్ట్రాలలో కానీ ప్రభుత్వాధికారములో ఉన్న కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు వర్కింగ్ కమిటి మొత్తము సభ్యులలో మూడోవంతకన్నా ఎక్కువమంది కాంగ్రెసువర్కింగుకమిటిలో సభ్యులుగా ఉండరాదని ఏ. ఐ. సి. సి. వారి మతము. ఇదిన్నీ సభ్యులను నిర్ణయించే సందర్భములో నేను గుర్తులో ఉంచుకోవ

(2 వ పేజి చూడుడు)

చైనా ప్రభుత్వాధ్యక్షపదవినుండి చాంగ్ కైషేక్ విరమణ

నాన్‌కింగ్, నవంబరు 28: ఇప్పటికి గత 25 సంవత్సరాలుగ చైనా భవితవ్యతను నడపిన చైనా జాతీయ ప్రభుత్వాధ్యక్షుడు జనరలిస్మో చాంగ్ కైషేక్ తాను అధ్యక్షుపదవి నుండి విరమిస్తున్నట్లు, నేటి చైనా జాతీయ ప్రజాపరిషత్సమావేశంలో సూచించాడని రాయిటర్ రాజకీయ విలేఖరి డూన్ కాంప్‌బెల్ తెలియజేస్తున్నాడు.

చైనాజాతీయ ప్రజాపరిషత్తుకు చిత్తు రాజ్యాంగ ప్రణాళికను నివేదిస్తూ, యిరితన రాజకీయ జీవితంలో సంధియుగమని చాంగ్ కైషేక్ అన్నాడట. దాదాపు వెయ్యిమంది పరిషత్ప్రతినిధుల సమక్షంలో ఈ పన్యసిస్తూ చాంగ్ కైషేక్ యిలా ఉద్ఘాటించాడు.

"ఇప్పుడు నేను మీకు నివేదించిన చిత్తు ప్రణాళిక, చైనాలో జాతీయప్రభుత్వం అంతమై, ప్రజాప్రభుత్వశకం ప్రారంభమైందనడానికి ప్రబలచిహ్నం. చైనాప్రభుత్వ బాధ్యతా నిర్వహణకు ప్రజాపరిషత్తు పూనుకొన్నది. ఇంతటితో నా రాజకీయ జీవితము పూర్తియైనట్లే."

"ఇప్పటికి నాకు పట్టిపూర్తియైంది. సర్‌యెట్‌సేన్ చనిపోయిన దగ్గరనుంచి,

ఇప్పటి 21 వ సంవత్సరాలుగా, చైనాప్రభుత్వ బాధ్యతానిర్వహణ నా భుజస్కంధములపైపడ్డది. ఈ బాధ్యతల నన్నింటిని, యిప్పుడు ప్రజాపరిషత్తు స్వీకరించింది. ఇక నాకు రాజకీయంగా యే కోర్కెలు లేవు."

పరిషత్తు అధ్యక్షుస్థానాన్ని అలంకరించిన డా॥ హుషిహోకు, జనరలిస్మో తన చిత్తు రాజ్యాంగ ప్రణాళికను అందజేశాడు.

ఆల్ ఇండియా ఇండస్ట్రియల్
ఎగ్జిబిషన్ & పార్కు ఫెయిర్
(నగర కార్పొరేషన్ ఎస్. ఐ. ఏ. ఏ. మెంబెర్ వారి యాజమాన్యమున)
మద్రాసు పీపిల్సు పార్కు స్టేడియమువద్ద
15-12-1946 మొదలు 15-1-1947 వరకు
స్టేడియము ఆవరణలో 1946 డిసెంబరు 4 వ తేదీ ఉదయము 10 గంటలకు క్రింది వాటి హక్కుల నిత్త వేలము వేయబడును.
బ్రాహ్మణులు రెస్టారెంట్, మిలిటరీ రెస్టారెంట్, వక్కలు, సిగరెట్లు మున్నగు వాని అమ్మకము, సోడా అమ్మకము, సైకిల్ స్టాండు, పండ్లు అమ్మకము, కొబ్బరికాయల అమ్మకము, పూల అమ్మకము, స్టేడియమువద్ద నున్న సరస్సులో పడవ షికారు (Merry Go Round) 8 బోట్లు వున్నవి.
1946 సం॥ డిసెంబరు నాలుగవ తేదీనాడు గాని అంతకు పూర్వము గాని చేరునట్లుగా సీలువేయబడిన టెండర్లు దిగువరాటికి కోరబడుచున్నవి.
అడ్వర్‌టైజుమెంట్ అండ్ పబ్లిసిటి
పందిళ్లు వేయడము—యెలెక్ట్రిక్ ఇన్‌స్టలేషన్.
వివరములకు:
ఆర్గనైజర్సు,
28, ఆదియప్పనాయకన్ వీధి,
జి. టి. మద్రాసు.
ఫోను 8728 టెలిగ్రాం: 'WHITESALT'

గంటల పంచాంగం

వ్యయ సం॥ మార్గశిర శు॥ షష్ఠి
1946 నం॥ నవం 30 శనివారం
శు॥ షష్ఠి ప 1-41 త్ర ఉ 7-37 వర్జ్యం ప 11-56 ల 1.40 కు.
శు॥ సప్తమి డిసం 1 ఆదివారం
ఆ॥ సప్తమి ప 2-56 ధ ప 9-32 వర్జ్యం సా 5-6 ల 6-47 కు.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ మార్గశిర శు॥ షష్ఠి
శనివారము

కృపలానీగారి సంజాయిషీ

కాంగ్రెసు కార్యవర్గమునకు, తా నేరుకొనిన సభ్యుల పేర్లను ప్రకటించుచూ, అధ్యక్షుడు ఆచార్య కృపలానీగారెట్టి సంజాయిషీని యివ్వకపోయిన బాగుండెడిది. ఒకవేళ సంజాయిషీ అనునది ఇవ్వక తప్పదని అభిప్రాయపడిన, డా॥ పట్టాభి సీతారామయ్యగారిని వదలి వేయుటను గురించి, దక్షిణ భారతమునుండి ఈ సందర్భమున తమకు, పంపబడిన వినతులను గురించి, ప్రస్తావించక యుండవలసినది.

"నాపాత సహచరుడైన డా॥ పట్టాభి సీతారామయ్యగారిని, కార్యవర్గ సభ్యులలో చేర్చుకొనుటకు నేనెంతగనో ఇష్టపడియుండెడివాడిని. కాని దక్షిణ దేశమిత్రులు తమకు నచ్చినవారిని సూచించుటలో ఏకీభావమును కనుపరచలేదు. నేను ఎక్కువమందిని తీసికొనడానికి వీలు లేదు." అని ఆచార్యుడు తెలిపెను. శ్రీ రాజగోపాలాచారిగారిని పేర్కొనుటవల్ల తమిళ నాడుకు, ప్రాతినిధ్యము లభించినది కాబట్టి, రాజగోపాలాచారిగారిని తీసికొనుటలో ఎట్టి సంజాయిషీ ఇవ్వలేదు కాబట్టి, ఇక, ఒకరిని తీసికొనుటయందు ఇష్టాయిష్టములు తెలిపిన "దక్షిణదేశ మిత్రులు" ఆంధ్ర మహాజనులనేనని వేరేచెప్పనవసరము లేదు.

అంతేగాని, "భిన్నాభిప్రాయములుగల దక్షిణదేశ మిత్రులు" సంతసించుటకు వారి భిన్నాభిప్రాయములు తొలగుటకు శ్రీ రాజగోపాలాచారిగారిని తీసికొనరని చెప్పుటకు వీలు లేదు.

డా॥ పట్టాభిగారిని వదలివేయుటకు కారణము లేవి అని తెలియజేయుటకు కృపలానీగారి సంజాయిషీ ఉపకరించునుగాని, అవి సవ్యమైనవని గాని తృప్తికరమైనవని గాని చెప్పుటకు వీలు లేదు దక్షిణదేశ మిత్రులలో ఏకాభిప్రాయము లేకపోవుట, ఎక్కువ మందినితీసుకొనుటకు అవకాశము లేకపోవుట అను రెండు కారణములు కృపలానీగారు తెలియజేసిరి. వీటిలో ఏ ఒక కారణము కూడ విమర్శలకు తృప్తి నివ్వజాలదు. తాము వరించిన మిగతా రాష్ట్రనాయకుల విషయమున ఆ ప్రాంత మిత్రులు ఏకీభావమును కనుపరచిరని చెప్పుటకు వీలున్నదా? ఆ సూత్రముమీదనే అందరిని తీసికొనిరా? సభ్యులను పరిమితిగానే తీసికొనవలసి యున్నందువల్ల కలిగిన అవరోధము, ఒక ఆంధ్రుని విషయములో వచ్చి యుండజాలదు కదా? అట్లయిన సంయుక్తరాష్ట్రమునుండి, ఇపుడు పేర్కొనినంత మందిని తీసికొనవలసియుండ నవసరము లేదు. ఆ రాష్ట్రమునుండి, ముగ్గురికి బదులు ఇద్దరిని తీసికొని, ఆంధ్రులవిభిన్నాభిప్రాయములను సమన్వయపరచుటకు ఆంధ్ర దేశము నుండి, ఇద్దరిని తీసికొని యుండవచ్చును. ప్రస్తుతము కాంగ్రెసులో నెహ్రూగారికిగల ఆధిక్యతనుబట్టి ఇది సాధ్యముకాకపోయి యుండవచ్చును. మొన్నటివరకు తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షతతో పాటు నెహ్రూగారు కాంగ్రెసు అధ్యక్షులుగ నుండిరి. ఆయన కార్యవర్గములో స్వరాష్ట్రీయులు ఎంత ఎక్కువగ యున్నది. అందరెరిగినదే.

నెహ్రూగారి రాష్ట్రప్రధాని అయినగోవిందవల్లభ పంతుగారిని తమ కార్యవర్గములో నిబంధననుసరించి తీసికొనజాలక పోయినందుకు కృపలానీగారు విచారపడిరి.

ఒకవేళ ఆంధ్రులనుండి, డా॥ పట్టాభిగారిని తప్ప తదితరుల నెవరిని ఏరుకొన వారికిష్టము లేకపోయిన అది వేరువిషయము. ఏకాభిప్రాయము లేదను మిషచే, ఆంధ్రులకు కార్యవర్గములో స్థానము లేకుండ చేయుట సంస్తవనీయము కాజాలదు. అంతేకాక, కృపలానీగారు ఆవిషయమును ప్రపంచమునకు చాటవలసిన అవసరములేదు, అగత్యమంత కన్నను లేదు. డా॥ పట్టాభిగారి యెడ తమకుగల గౌరవమును ప్రస్ఫుటింపచేయు సంకల్పముతో నేగాక, ఆంధ్ర నాయకుని కెవరికి కాంగ్రెసు కార్యవర్గమున స్థానము రాకపోవుటకు ఆంధ్రకాంగ్రెసువాదు లే కారణమని, ముందైననూ ఐక్యభావముతో వ్యవహరించుట నేర్చుకొనవలసినదని గ్రహింపజేయుటకు ఈ ప్రకటన అవసరమని కృపలానీగారు భావించి యుండవచ్చును. అయితే, భేదాభిప్రాయమున్నదను మిషచేత అసలు ఆంధ్రులకు ప్రాతినిధ్యము త్రోసివేయుట కన్న ఆంధ్ర నాయకులలో ఎవరిని తీసికొని నప్పటికి, అధ్యక్షునికి విన్నపములు చేసికొనిన ఉభయపక్షముల వారికి ఇంతకన్న సంతృప్తిగ యుండెడిదనుటకు సందేహము లేదు.

త్వరలోనే లండనుకు బర్మా నాయకుల ప్రయాణం

బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చించేందుకట

రంగూన్, నవం 28: బర్మారాజ్యాంగ సమస్యలపై బ్రిటిషు ప్రభుత్వంతో చర్చలు జరిపేమిత్తం, బర్మా తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు కొందరు, త్వరలోనే లండన్ వెళ్లవచ్చని ప్రభుత్వానికి సన్నిహితంగా ఉన్న కొన్ని వర్గాలద్వారా విశ్వసనీయంగా తెలియస్తోందనిఆసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి వ్రాస్తున్నాడు. బర్మా గవర్నర్‌కు ఆర్థిక శాఖా సలహాదారుడైన యల్ టెయిత్ నిన్న సెలండన్‌నించి బర్మా వచ్చాడు. ఈయన ఆగమనాన్ని పురస్కరించుకొని విపుల ఆర్థిక అధికారాలు కావాలని కోరుతున్న బర్మా కోర్కెలు కొంతవరకు అంగీకరింపబడ్డాయి. ఆర్థిక వ్యవహారాలో కొన్ని హక్కులు బర్మాకు లభించాయని, పైనదహరించిన ప్రభుత్వ సన్నిహితవర్గాలు తెలుపుతున్నాయి

బర్మాకోరికలు అంగీకరింప బడుటచే బర్మా ప్రభుత్వ సభ్యులు లండన్ వెళ్ళనవసరం లేదని బర్మా ఆర్థిక శాఖా సభ్యుడు యు. టెన్‌టులీ ఎ. పి. ఎ. విలేఖరి సందర్శింగా అన్నాడు.

శరణార్థులకు గాంధిజీ సలహా

"ధీరులకండి గృహములకు తిరిగి వెళ్లండి"

శ్రీరాంపూరు, నవంబరు 29: "మహమ్మదీయ జనాకీర్ణమైన తన గ్రామమునకు ఒకే ఒక శరణార్థి వెళ్లవలసి వచ్చినను ఆతడు వెళ్లవలెనని నేను నిస్సంకోచముగా సలహా నిచ్చెదను. పురుషులైనను సరే స్త్రీలైనను సరే ధీరులు కావలసినయెడల యిట్టి ధైర్యమవసరము" అని నేడు శ్రీరాంపూరులో జరిగిన ప్రార్థనసభలో సుబన్యసించుచు గాంధిమహాత్ముడు చెప్పెను.

ఈ విధముగా సలహానిచ్చుట వివేకమా యని ప్రశ్నించు లేఖలు తనకు అసంఖ్యాకములుగా వచ్చుచున్నవని చెప్పుచు మహాత్ముడిట్లనెను. మనము ఆత్మగౌరవము కల జాతి కావలసినయెడల యిది అత్యవసరము. స్త్రీలకు పురుషులకు నేను విచక్షణ చూపను. పురుషులెంత స్వతంత్రులో స్త్రీలు కూడ అంత స్వతంత్రులేనని స్త్రీలు భావించవలెను. ధైర్యము ఒక్క పురుషుని సొమ్ము మాత్రమే గాదు. ఆత్మగౌరవము గావించుకొను పట్టున వెఱపలివారి సహాయము పేక్షింపరాదు. ప్రజలు స్వీయ ప్రాణ సంరక్షణార్థము ఆత్మగౌరవమును మరచుచుండిరని నేను చూచినదానివల్లను, విన్నదానివల్లను తెలియుచున్నది. తమ గౌరవమును, ధనమును రక్షించుకొనుటకు ఆత్మత్యాగము చేసుని వారికి స్వదేశిలేదు. స్వరాజ్యములేదు. తమ గౌరవము కొరకును, ఇస్లామ్ మత గౌరవముకొరకును వరణార్థులు వారివారి గ్రామములకువెళ్లి, అచట నివసించుచు అధిక సంఖ్యాకులగు మహమ్మదీయుల మధ్య తమకెట్టి ఆపదా కలగదని భావించవలెనని తాము ఆతురత పెడుచున్నట్లు నవకాళీవచ్చిన మంత్రి పార్లమెంటరీ కార్యదర్శులు ప్రకటించుచున్నారు. వారిచ్చినమాటను యెట్టి సంకోచము లేకుండా నేను నమ్ముచున్నాను. ప్రజలు గూడ నమ్మవలెనని కోరుచున్నాను. నమ్మువారు యెన్నటికి నష్టపడరు. మోసపుచ్చువారెల్లప్పుడు వుండనే వుందురు. ఏ మతములోనూ గూండా తత్వమునకు తావులేదు" అని మహాత్ముడు చెప్పెను. అ. ప్రె.

శ్రీరాంపూరులో మహాత్ముని కాలక్షేపము

శ్రీరాంపూరు, నవంబరు 29: గాంధి మహాత్ముడు ఈ చిన్నగ్రామమునకు వచ్చి నిన్నటికి వారమురోజులైనది. సాధారణ గ్రామస్థులతో మహాత్ముడు సన్నిహిత సంబంధ మేర్పరుచుకొనుట, మహమ్మదీయ గృహములకు వెళ్లుచుండుట తిరిగి శాంతి యేర్పడువరకు నవకాళీ వదలివెళ్లనని పదే పదే చెప్పుట సహాయ కేంద్రములలో తలదాచుకొన్న కొంతమంది శరణార్థులకు కొంత ధైర్యము కలిగించినట్లు కనిపించుచున్నది. తాము ప్రతిరోజు పగటిపూట తమయిండ్లకు వెళ్లి వచ్చుచున్నారని, కొన్నివేళల రాత్రిపూట అచ్చట గడుపుచున్నారని శరణార్థులతో చాలమంది చెప్పుచున్నారు. వారి స్త్రీజనము మాత్రము, యింకను రక్షణ శిబిరములలోనే యున్నారు. శ్రీరాంపూరునుండి రాంగంజికి వెళ్లుకోడ్డు కిరువైపుల కొందరు గృహపునర్నిర్మాణము గావించుచున్నట్లు కానవచ్చెను. తగలబడిపోయిన యిండ్లను మహమ్మదీయులు పునర్నిర్మించుచున్నట్లు గాంధిమహాత్ముని మతానుకూల వార్తవచ్చినది. కాని ఈసమస్య చాలా పెద్దది.

గాంధిమహాత్ముడు నేటి సాయంకాలము హాజీగంజికి వెళ్ళినప్పుడు కరిసర గ్రామదేవాలయము ఘంటలు వినబడెను. అల్లరులు ప్రారంభమైన తర్వాత ఈఘంటారవము వినబడుటకిదియే ప్రథమమని గ్రామస్థులు మహాత్ముని తో చెప్పిరి.

గాంధిమహాత్ముడు యిరుకైన గ్రామరోడ్లమీదను, అడవులనుండా వెళ్లు శాంతి బాటలమీదను నడిచి మహమ్మదీయుల యిండ్లకువెళ్లి, అచ్చట నివసించుచారిజీవితమును గూర్చి, ఆర్థిక పరిస్థితులను గూర్చి, విద్యనుగూర్చి ప్రశ్నలు వేయుచు ఈ ప్రాంతమునందలి ప్రజలు చాలా మంది, ముఖ్యముగా హరిజనాలి చేసికొనువారు. అల్లరులవల్ల పరోక్షముగా కలిగిన ఫలితములవల్ల కష్టపడుచున్నారు. వైద్యులు గూడ తక్కువగానేయున్నారు. అల్లరుల సమయమున దుండగీండ్రు ఆసుపత్రులను గూడ ధ్వంసము చేయుటచే రోగులకు సందులిచ్చువారు లేకున్నారు. మహాత్ముడు రెండు సార్లువెళ్లిన ఒక మహమ్మదీయ గృహములో 8 ఏండ్ల బాలుడు కొలాజారు వ్యాధివల్ల బాధపడుచున్నాడు. కాని అతని గతి కనగోనుకొనుటకు వైద్యుడులేడు. మందులు గూడలేవు నిన్న మహాత్మునికి వైద్యశుశ్రూషకు భద్రతకు శాలేదు. నేడాయన మరల వైద్యునికి కబురంపియున్నాడు. తాను వైద్యుడు కాకపోయి నప్పటికి మరియొకనికి ప్రమాదవశమున కాలికిగాయముకాగా తానే శస్త్రచికిత్సచేసిననని మరియొక మహమ్మదీయుడు మహాత్మునితో చెప్పెను. అ. ప్రె.

యు. ఆంగ్ సన్‌పై హత్యాప్రయత్నం

పోలీసు అధికారుల ప్రకటన

రంగూన్, నవంబరు 28: ఇటీవల బర్మా మెట్ట ప్రాంతాలలో పర్యటన చేస్తున్న కాలంలో, బర్మా గవర్నర్, కార్యవర్గ ఉపాధ్యక్షుడు యు. ఆంగ్ సాన్‌ను హత్య చేయాలని కొందరు కుట్రపన్నినట్లు పోలీసు అధికారులు యిచ్చిన వెల్లడించారు. ఈసందర్భంలో, పోలీసులు ఒకనిని అరెస్టు చేశారు. తన ప్రయత్నానికి సంబంధించి కొన్ని కాగితాలు దొరకాయి. నవంబరు 17 తేదీన ప్యియన్మానా వద్ద ఆంగ్ సన్‌ను హత్యచేయడానికిప్లాను వేయబడిందని ఇతని వద్ద పున్న కాగితాలద్వారా తెలుస్తోంది.

కేంద్ర శాసనసభ బడ్జెటు సమావేశం

వచ్చే సంవత్సరం జనవరి 20 తేదీన న్యూఢిల్లీలో ప్రారంభ మౌతుంది

న్యూఢిల్లీ, నవంబరు 29: కేంద్ర శాసనసభ బడ్జెటు సమావేశం 1947 జనవరి 20 తేదీ సోమవారంనాడు న్యూఢిల్లీలో ప్రారంభ మవుతుందని తెలుస్తోంది.

కొత్త కార్యవర్గం

(1 వ పేజీ తరువాయి)

లనివచ్చింది. ఈ విషయము గుర్తులో ఉంచుకొన్నందువల్లనే పండిత గోవిందవల్లభ పంతును వదిలివేయవలసివచ్చింది. ఈ కమిటీలో ఆయన అతి గొప్పగా పని చేసినప్పటికిన్నీ ఆయనను వదిలివేయక తప్పింది కాదు. ఆయన పేరు ఈ సభ్యుల జాబితాలో లేకపోయినప్పటికిన్నీ ఈ కమిటీవారు ఆయన సహాయాన్నీ, సలహానూ పొందుతూనే ఉంటారు, నా పాత సహచరుడు డాక్టరు పట్టాభి సీతారామయ్యను సభ్యులలో ఉంచవలెనని ఎంతో అనుకొన్నాను. కాని నా దక్షిణాది మిత్రులు సభ్యుల నిర్ణయములో ఏకాభిప్రాయము తోలేరు. అందువల్ల నా నిర్ణయము పరిమితము అయింది. ఏమయినప్పటికిన్నీ యథాప్రకారముగా డాక్టరు పట్టాభి సీతారామయ్య సలహా చెపుతూ సహకారము చేస్తారని విశ్వసిస్తున్నాను. నేను ఆడగనిదే నాకు కిందటి 48 గంటలలో దక్షిణాది వారు సలహా చెపుతూ టెలిగ్రాముల వర్షాన్ని కురిపించినారు. వర్కింగ్ కమిటీ సభ్యత్వ విషయములో ఈ మాదిరి ప్రచారము చేయడము వింతగా ఉంది. ఇటువంటి ప్రచారము ఇదివరకు ఎన్నడూ కాంగ్రెసులో జరగలేదు. మనసంస్థ గౌరవాన్ని కాపాడేటందుకోసము ఇటువంటి ప్రచారాన్ని ఎంత మాత్రమూ ప్రోత్సహించరాదు.

ఇప్పుడు విషమపరిస్థితులలో ఉన్నాము. బ్రహ్మాండమైన ఓపిక, అత్యంతధైర్యము అతి జాగరూకత అన్ని విషయాలలో కావలసివుంది. ఈ గుణాలకు ఈ కొత్తజట్టులో లోపము వుండదని నేను నమ్ముకున్నాను. వీరు అత్యంత అమోఘముగా పనిచేస్తి మనజాతీయ గౌరవాన్నీ మనసంస్థ గొప్పతనాన్నీ నిలపెడుదారని నేను విశ్వసిస్తున్నాను. వందే మాతరమ్.

ఇదివరకు ఎన్నడూ కాంగ్రెసువర్కింగు కమిటీలో సభ్యుడుగా పనిచేయనివాడు శ్రీ జుగల్ కిశోరు ఒక్కడే. ఈయన 1893 లో జన్మించినాడు. ఆక్సఫర్డు యూనివర్సిటీలో చరిత్రలో ఆనర్సుపట్టము పొందినాడు. భారతదేశములో అనేక జాతీయ విద్యాసంస్థలలో అధ్యాపకుడుగా పనిచేసినాడు. యం. పి. రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీకి సాధారణ కార్యదర్శి.

ఈజిప్టు ప్రధాని లేఖ

(1 వ పేజీ తరువాయి)

నెరవేరడానికి నిర్దిష్ట విధానాలను మీరు సూచించండి" అని యీ ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిని తీవ్రంగా విమర్శించిన ఏడుగురు సభ్యులకు సమాధానమిస్తూ సిద్కీ అన్నాడు.

"ఉభయదేశాలమధ్య కుదిరిన యీ మైత్రి ఒడంబడిక ఫలితంగా, ఈజిప్టుదేశం విశ్వసనీయతను సాధించడమేగాకుండా సూడానునుగూడా తన ఆధిపత్యక్రిందకు తీసుకొనివస్తుంది. ఇంగ్లాండు-ఈజిప్టు-సూడానుదేశాలమధ్య, భవిష్యత్రాజకీయ విధానాలను, యీ ఒడంబడిక నిర్వచిస్తుంది. ఈ ఒడంబడిక ఈజిప్టు సంకటం చేసినతరువాత, సూడాన్ విషయంలో బ్రిటను అంగీకరించిన ఒప్పందాలను ఆచరణలో పెట్టమని కోరుతూ, ఈజిప్టు తిరిగి సంప్రదింపులు జరపడానికి హక్కుంది. సమష్టి రక్షణ సంఘం యేర్పరచడంద్వారా, బ్రిటను తిరిగి ఈజిప్టు పునరాక్రమించుకొంటుందనడం శుద్ధతప్పని, ఆ సమష్టి రక్షణ సంఘం సలహాసంఘమాత్రమేనని సిద్కీ అన్నాడు.

జిన్నా విషయమై వేవెల్ ప్రకటన చేయాలి

మోహన్‌లాల్ సాక్సేనా అనంతశయనం సూచన

న్యూఢిల్లీ, నవంబరు 28: మోహన్ లాల్ సక్సేనాయన్నూ, అనంతశయనం అయ్యంగారున్నూ జాయింటుగా చేసిన ప్రకటనము.

"బ్రిటిషు మంత్రివర్గమువారి భవిష్యత్కాలపథకాన్ని అంగీకరించినట్టుగా తన తరఫునకానీ ముస్లిములీగు తరఫునకానీ తాను ఏ విధముయిన వాగ్దానమూ రాజప్రతినిధికి చేయలేదని జిన్నా ప్రకటనమూచేసి ఇప్పటికి మూడురోజులుఅయింది. వేవెల్ ప్రభువు ఇందుకు మెదలకుండా ఊరుకొన్నాడు. లీగు నాయకుడి ప్రకటనను ఖండించడము భావ్యముకాదనుకొన్నాడు. పండిత జవాహర్‌లాల్ నెహ్రూ రాజప్రతినిధి ఉత్తరాలు ప్రకటించక పూర్వముకూడా జిన్నా ఇదమిత్థముగా బ్రిటిషుపథకాన్ని అంగీకరిస్తున్న వాగ్దానము చేసినాడని రాజప్రతినిధి చెపుతూవచ్చినాడు. ముస్లిములీగువారు బ్రిటీషు పథకాన్ని అంగీకరించిన విషయము భారత ప్రజలకు అందరికిన్నీ తెలిసేటందుకుగాను బ్రిటీషుప్రభుత్వము విశదముగా ఒక ప్రకటనము చేయవలెనని మేమున్నూ కోరినాము. ఉత్తరము ప్రకటించడము జిన్నా దాన్ని కాదనడము జరిగింది. ఇప్పుడు వేవెల్ ప్రభువు ఇంగ్లండు పోయేలోపల భారతీయప్రజలు ఆయన్ను నమ్మేటందుకుగాను ఆయనకున్నూ జిన్నాకున్నూ జరిగినదంతా వేవెల్ ప్రభువు ఒకప్రకటనము చేయవలెను.

రాజ్యాంగ పరిణామమును బహిష్కరిస్తూ సిక్కు పంథీల సంఘమువారు మొదట చేసిన తీర్మానాన్ని రద్దుచేసి అంగీకరిస్తూ సిఖ్కుపంథీల సంఘమువారు తాజాతీర్మానము చేసేటంతవరకున్నూ సిఖ్కుసభ్యుణ్ణి తాత్కాలిక ప్రభుత్వములో చేర్చుకోడానికి వేవెల్ ప్రభువు పట్టుపట్టినాడు. అది మరతుగా ఆనాడు చెప్పినాడు. ఈ విషయము జ్ఞాపకము తెచ్చుకోవలెను. జిన్నాతో రాజప్రతినిధికి లోగడ ఒకఅనుభవము కలిగియుంది. అటువంటి సందర్భములో ముస్లిములీగువారికి ఈ మరతును ఎందుకు రాజప్రతినిధి పెట్టలేదని ఆశ్చర్యపడుకున్నారు. ఏమయినప్పటికి జిన్నాకున్నూ రాజప్రతినిధికిన్నీ పరస్పరం జరిగిన విషయాలను అన్నిటిని వేవెల్ ప్రభువు వెల్లడించి తన వైఖరి తోటానికి తెలియజేయవలెను. అట్లా ఆయన చేయక పోయినట్లయితే ఆయన నిజాయితీని భారతీయులు ఎన్నడూనున్నూ నమ్మజాలరు.

ముస్లిము లీగ్‌వారు చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకొనేట్లు ఆయన చేయకపోవడము పొరపాటే. ఆయనకు ఉన్న పెద్ద బాధ్యతలలో ఈపొరబాటు వచ్చింది. ఇది నిస్సందేహము. ఈసందర్భములో అవసరము అయిన ప్రకటనముచేయకుండా ఆయన ఇంగ్లాండు పోయేట్లయితే బ్రిటిష్ మంత్రివర్గ పథకాన్ని ఆయన అమలుపరుస్తాడనే నమ్మకములేదు.

ఆంగ్లో ఇండియన్ నాయకుని అభిప్రాయము

లండన్, నవంబరు 28: ఆంగ్లోఇండియన్ నాయకుడు ఫ్రాంక్ అంతోని భారతదేశములో జరగబోయే రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి హాజరుకావడానికి న్యూయార్కునగరమునుంచి ప్రయాణము అయి ఈరోజున లండన్ చేరినాడు.

రాజప్రతినిధితో భారతీయ నాయకులను లండన్ రమ్మని బ్రిటీషు మంత్రివర్గమువారు ఆహ్వానించిన విషయాన్ని గురించి ఫ్రాంక్ అంతోని ఈవిధముగా చెప్పినాడు. "రాజ్యాంగ విధానాన్నిగురించి కొన్ని పద్ధతులను అంగీకరించడము ఇదివరకే అయిపోయింది. ఇప్పుడు దానిని గురించి తిరిగి ఎత్తుకొనడమువల్ల ప్రయోజనము ఏమి ఉంటుందో నాకు బోధపడడములేదు. బ్రిటీషు మంత్రివర్గమువారు చేసినపనిని తిరిగి తోడడముగా పనికి ఈ ఆహ్వానమువల్ల తోస్తూఉంది. ఈవిధముగా పాత విషయములను తిరగ తోడటమువల్ల బ్రిటీషు మంత్రివర్గమువారు చేసిన శాస్త్రవేనకకు నెట్టడము అవుతుందికస్సు, నుండుకుసాగడముకాదు. ఏ శాస్త్ర వచ్చిందో ఆశాస్త్రా యిందువల్ల సంపూర్ణముగా నాశము అయిపోతుంది. నా రాకకున్నూ రాజప్రతినిధి రాకకున్నూ సంబంధము లేదు. బ్రిటీషు ప్రభుత్వ ప్రతినిధులను ఎవరినీ నేను అధికార రీత్యా చూడదలచుకొనలేదు. అయితే అనేకమంది మిత్రులను మాత్రము కలుసుకొంటాను. మా సంఘాన్ని బ్రిటీషు మంత్రివర్గము ఘోరముగా జారవిడిచింది. ఆ విషయాన్ని పునరుద్ఘాటించి ప్రయోజనము లేదు.

భారతేతరులకు ఉద్యోగాలు ఇవ్వరాదు

సర్దార్ పటేలు ఉత్తరువులు

న్యూఢిల్లీ నవంబరు 28: భారతదేశ ప్రభుత్వ హోంశాఖ సభ్యుడు సర్దార్ వల్లభభాయిపటేలు భారతదేశ ప్రభుత్వ శాఖలు అన్నిటిలోనూ "ప్రత్యేక సందర్భాలలో తగినంతతక్కువశాలవరిమితితో అవసరము అయినప్పుడే" భారత దేశీయులు కానివారికి ఉద్యోగాలు యివ్వవలసిందని ఉత్తరువులు చేసినట్టుగా తెలుస్తూఉంది.

భారతదేశీయులు కానివారికి ఎవరికయినా ఏశాఖలోనయినా ఉద్యోగాలు ఇచ్చేటట్టయితే ఆ ఉద్యోగానికి భారతీయులను తరిఫీకుచేసే పరతుతోనే ఉద్యోగము ఇవ్వవలెనని ఆ ఉత్తరువులో ఉన్నట్టుకూడా తెలుస్తూఉంది. ఈ ఉత్తరువు భారతదేశ ప్రభుత్వ సివిల్ శాఖకే అన్వర్తిస్తుంది.

పరిషియాలో అంతర్యుద్ధం

క్వాజాన్ రాష్ట్రాన్ని ప్రభుత్వసేనల ఆక్రమణ

టెహరాన్, నవంబర్ 28: అజర్బైయిజాన్ సరిహద్దులోఉన్న 'కాజ్వన్ రాష్ట్రాన్ని నిన్నటిదినం పూర్తిగా పరిష్యాప్రభుత్వ సేనలు ఆక్రమించాయని, అజర్బైయిజాన్ సరిహద్దుదాటి లోపలికి చొచ్చుకొనిపోయి లూర్బిజ్‌ను ముట్టడించడానికి ప్రభుత్వ ఉత్తర్వులకోసం యీ సేనలు యెదురుచూస్తున్నాయని తెలుస్తోంది.

"ఈ అంతర్యుద్ధ ప్రమాదాన్ని సన్నిహితంచేస్తూ కుర్దిష్ అధికారులు, అజర్బైయిజాన్‌తో చేతులుకలిపి ఏకీభవించారు. అజర్బైయిజాన్ ఎన్నికల పర్యవేక్షణకై సైన్యాలను పంపడానికై పరిష్యా ప్లానుల నిరాకరించడానికి, కుర్దిష్ అధికారులు అజర్బైయిజాన్ ప్రభుత్వంతో ఒకటైనది.

"నా స్వంత మనుష్యులతో ఎన్నికలను నేను పర్యవేక్షించగలను" అని కుర్దిష్ నాయకుడు ఘాజీమహమ్మద్ పరిష్యా ప్రధాని ఘవాంతో ఖండితంగా చెప్పాడట.

దారుణ చిత్రవధ

"ఈ అభివృద్ధి నిరోధక ప్రధాని ఘవాంతుల్తానే మాన్యవహారాలను సరిగ్గా పరిష్కరించుకొనే రోజు రాత్రికి పోదు అని టేబ్రిజ్ రేడియో బెదిరిస్తూ ప్రకటించింది.

"టెహరాన్‌కు ఈశాన్యంగా 180 మైళ్ల దూరంలోఉన్న జెజడ్ పట్టణాన్ని ప్రభుత్వసేనలు గత శనివారంనాడు ఆక్రమించుకొన్నాయి. అప్పటినుండి ఆ పట్టణంలోని అమాయకులైన స్త్రీలను, పిల్లలను ప్రభుత్వసేనలు చిత్రవధ చేస్తున్నాయి. జెజడ్‌పై పరిష్యా ప్రభుత్వ సేనల దండయాత్ర, 7 వ శతాబ్దానాడు పరిష్యాపై, పచ్చిసెత్తుర త్రాగే మొగలులు చేసిన దండయాత్రకు పోల్చవచ్చు" అని టాబ్రిజ్ రేడియో ప్రకటించింది.

"జెజడ్‌లోని, ముస్లిం మత నాయకుడు ఇమాంజో మెహను హత్యచేసిన అభివృద్ధి నిరోధకశక్తులకు మరణదండనే"నని యీ రేడియో హెచ్చరించింది. కాని నిజానికి ఇమాంజో హెరో టెహరాన్‌లో సజీవంగానే ఉన్నట్లు ఈ రాత్రి వచ్చిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది. జెజడ్ పట్టణాన్ని సందర్శించిన విదేశ పత్రికా విలేఖరులు, ఆ పట్టణంలో దోపిడీలు హత్యలు జరుగుచున్నట్లు రుజువుపర్చే 125 పత్రాలు తమకు లభించాయని చెప్పారు.

తొలివార్తలు

టెహరాన్, నవంబరు 28: "పరిష్యా కేంద్ర ప్రభుత్వానికి, అజర్బైయిజాన్ రాష్ట్రానికి మధ్య జరిగిన అన్ని ఒడంబడికలు పూర్తిగా రద్దయినవని, అజర్బైయిజాన్ గవర్నరు జనరల్ సాలోమ్తి లోడ్జీవిడ్ యీరోజు చేసిన ప్రకటనను బట్టి పరిష్యా వ్యవహారాలు కృతిమించాయని తెలుస్తోంది.

అజర్బైయిజాన్ గవర్నరు జనరల్ పై విధంగా ప్రకటించిన వెంటనే, పరిష్యా ప్రధాని ఘవాం సుల్తానే వెంటనే డ్జీవిడ్‌కు ఒక కేబుల్ పంపాడు. అజర్బైయిజాన్ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు సక్రమంగా జరగుతున్నాయో లేదో తనిఖీ చేయడానికి, అజర్బైయిజాన్ లోనికి వస్తున్నాయని, వీటిని నిరోధించడానికి ప్రయత్నిస్తే, పరిస్థితులు తీవ్రంగా విపరిస్తాయని, ఆకేబులంలో ఘవాం సుల్తానే తెలియజేశాడు.

కుర్దిష్‌నాయకుడు ఘాజీ మహమ్మద్‌కు కూడా, యిలాటి సందేశాన్నే ఘవాం పంపాడు.

మాస్కో ప్రేగ్ నగరాలలో

భారతదేశరాయబారుల ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 28 ఈ మధ్య కేంద్రశాసనసభలో పండిత జవహర్‌లాల్ నెహ్రూ సూచించినట్టుగా రష్యావారితో రాయబారాలు నడపడానికి భారతదేశ ప్రభుత్వము వారు నిర్ణయించినట్టుగా తెలుస్తూ ఉంది. నాన్కింగ్‌లో ఉన్న భారతీయ హైకమీషనరున్నూ ఇప్పుడు ఇంగ్లండులో ఉన్న కృష్ణనెహ్రూయున్నూ మాస్కోనగరానికి బయలుదేరుతారని తెలుస్తూ ఉంది వీరు సాధ్యమయినంత త్వరలో అక్కడికివెళ్ళి తారనిన్నీ, భారతదేశ రాయబారిని రష్యాలో ఉంచేటందుకున్నూ రష్యన్ రాయబారిని భారతదేశములో ఉంచేటందుకున్నూ ఏర్పాట్లుచేస్తారు మొత్తముమీద యీరాష్ట్రములో భారతీయ రాయబారులను ఇద్దరిని ఒకరిని మాస్కోనగరములో ఒకరిని ప్రేగ్ నగరములోనూ ఉంచేటందుకు భారతప్రభుత్వముసంకల్పించినట్లు తెలుస్తూ ఉంది.

అంధకారాన్ని నిర్మూలించే దివ్యజ్యోతి కన్పిస్తుంది

అందాకా వేచిఉండమని సతీన్ సేన్‌కు మహాత్ముని హితవు

"అత్యంత క్లిష్టపరిస్థితులను యీనాడు బెంగాలు ఎదుర్కోవలసివచ్చింది ఈ పరిస్థితుల్లో యేంచేయాలో నాకు తెలియడంలేదు. ఈ అంధకారాన్ని పటాపంచలుచేసే జ్యోతి ప్రత్యక్షంకాగలదని నే నాశిస్తున్నాను. అందాకా నిరీక్షిస్తూ భగవంతునిప్రార్థిస్తూఉండు అంతేగాని ప్రస్తుతానికనీకు నే నేమీ సలహా యివ్వలేను అనిమహాత్మాగాంధి, సతీన్ సేన్ పంపిన లేఖకు సమాధానంగా ఒకలేఖను వ్రాశాడు. బెంగాల్ మతకలహ పరిస్థితినిగురించి సతీన్ సేన్ మహాత్మునికి ఒకలేఖపంపాడు.

సంయుక్త రాజ్యాల సైనిక బలసంఖ్య వివరణ

న్యూయార్కు, నవంబరు 27 సంయుక్త రాజ్య మహాసభలో సభ్యత్వంగల అన్ని రాజ్యాలవారున్నూ తమ సేనలయిదేశాలలో ఎంతెంత ఉన్నవో స్వదేశంలో ఎంతఉన్నవో ఆ లెక్కవివరముల సమ్మిళితి ప్రచురణార్థము సంయుక్త రాజ్యసభయొక్క భద్రతామండలికి నివేదించవలెనని బ్రిటిషు ప్రతినిధి ఒక తీర్మానమును ప్రతిపాదించగా సంయుక్త రాజ్య సహాసభి తాలూపు రాజకీయ వ్యవహారకమిటి ఆమోదించెను.

ఈ సైనిక సంఖ్యా వివరణములను నివేదించుటలో స్వదేశమందున్న సేనల జనాభాలెక్కను కూడా నివేదించవలెనా అనేది చాలా విషమప్రశ్నగా నుండెను. ఇందుపై రష్యా ప్రతినిధియైన మోలటోవు అధిక్షేపించెను కాని, వోట్లు గైకొనగా బ్రిటిష్ ప్రతినిధి ప్రతిపాదించిన తీర్మానమే ఆమోదింపబడెను. అనుకూలురు 40 మంది ప్రతికూలురు 10 మంది గైరుహాజరు ఇద్దరు.

మొట్టమొదట రష్యాప్రతిన

POST-WAR FOOTWEAR BY A FAMOUS MAKER

వెల్టెడ్ డర్బీ
పాదరక్షలు
నలుపు రంగువి రు. 19/4.
గోధుమ రంగువి రు. 19/12.

ఆదినుంచీ కూడా, పురోగమనానికి పాదరక్ష, అత్యవసరమైయున్నది భారతదేశపు రాజ్యాంగవేత్తలకూ, సాంకేతిక శాస్త్ర నిపుణులకూ, సుఖకరమైన నమ్మకమగు పాదరక్షలు యీనాడు మరీ అవసరమైనవి. ఇదివరకు విదేశపు వెల్టెడ్ పాదరక్షగాని, తొడుగని వారంతా నేడు, కొత్త ఫ్లెక్సు యూనివర్సిటీ, గ్రాడ్యుయేట్ రకములు తృప్తికరముగా నున్నవని తెలుసుకున్నారు. అసలైన ఫ్లెక్సు పాదరక్షలన్నిటి మీదను పేరు, ఖరీదును చూచి కొనుడు వీటిని సేకరించుట కష్టమైనచో, మీ సమీపమున గల ఫ్లెక్సు ఏజంట్లపేరు తెలిసికొనుటకు మాన్యుఫాక్చరర్లకు వ్రాయుడు.

FLEX
THE DURABLE FOOTWEAR FOR INDIA

చీఫ్ ఫ్లెక్సు ఏజెంట్లు:
ది బల్లా మా కంపెనీ,
మెస్టన్ రోడ్, కాన్పూరు.

ఎఫ్. డబ్ల్యు. టి. ట్రావెల్ గుడ్సు తయారింపు
ది నార్తు వెస్టు టానరీ కంపెనీ, కాన్పూరు.

ఫాస్టు, లూజ్ పుల్లీలుగల పంపింగు సెట్లు,
ఎలక్ట్రిక్ పంపింగు సెట్లు, బెల్టింగులు
ఎలక్ట్రిక్ మోటార్లు మున్నగువాటికి
క్రిందివారికి వ్రాయుడు:
నేషనల్ ఇంజనీరింగు కంపెనీ,
379—ఎ, ఎన్ప్లనేడ్ రోడ్డు, జి. టి. మద్రాసు. 1

Phone BB 5813. Telegram: MITIKATEL.

గొప్ప అవకాశము

క్రింది కెపాసిటిగల ల్యూబ్రికేటింగు నూనెపీపాలు రైశ్వరసీదులు సిద్ధముగా నున్నవి 40/45, 30/34; 20/24; 4/5 ఇంపీరియల్ గ్యాలన్లు. ఆఫర్లు కోరబడుచున్నవి

COOCH BEHAR INDUSTRIES LTD.,
174, Harrison Road, Calcutta.

మద్యనిషేధము మీకు శాంతినిచ్చును
పిగ్మీ మీకు ఐశ్వర్యము చేకూర్చును

పనుకటిరోజులలో మీరు అణాలు, రూపాయలు త్రాగుడుక్రింద తగలేయుచుండెడివారు. ఇందువల్ల మీకు ఆపదలు సంభవించి కొంపలో శాంతి అనేది లేకుండపోయినది. ఇకనుంచి, నిత్యమూ పిగ్మీ డిపాజిట్ స్కీముక్రింద మీ యింటివద్దకు వచ్చి వసూలుచేసేవానికి ఆ అణాలు రూపాయలు, యిస్తే కొలదికాలములో పెద్ద మొత్తమును కూడ బెట్టినవాడవై, నీ అంటట నీవే వ్యాపారము చేసికొనగలవాడవు కాగలవు.

THE CANARA INDUSTRIAL & BANKING SYNDICATE, Ltd.
కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్.
స్థాపితము: 1925.
ఆస్తులు — నాలుగు కోట్లు.

బ్రిటిష్ ప్రభుత్వ ఆహ్వానం

బ్రిటిష్ ప్రముఖులవిమర్శలు

లండన్, నవంబరు 27: భారతదేశములోని పెద్ద రాజకీయ పక్షముల నాయకులను లండనుకు రావలెనని బ్రిటిషు ప్రభుత్వమువారు ఆహ్వానించిరి. భిన్నపక్షములకు సామరస్యమును సమాధానమునుకలుగజేయుటకై సంప్రతింపుల నిమిత్తము ఆహ్వానించిరి. ఒకవిధమైన రౌండు టేబిలు సభగా జరుపబడును. ఈ విషయమై బ్రిటిషు పార్లమెంటులోని భిన్నపక్షముల నాయక ప్రముఖులు యీ క్రిందివిధముగా వ్యాఖ్యానము చేసిరి.

రెజినాల్డు సోరెన్సనుగారు (పార్లమెంటులో కార్మికపక్ష సభ్యుడు) ఇలా అన్నారు: ఈ సమాలోచనలవల్ల ముస్లిం లీగుకు కాంగ్రెసుకు సద్భావ సామరస్యము తేర్పడగలవు. భారతదేశ పరిపాలనాధికారము బ్రిటిషువారి చేతులలో నుండి ప్రజల చేతులలోనికి మారవలసియున్నది.

ఈ మార్పు ఏవిధమైన సంక్షోభము లేకుండా జరుగవలెను. ఆ కోరికతోనే బ్రిటిషు కార్మిక పక్షపు ప్రభుత్వము యిప్పుడు భిన్నపక్ష నాయకులను లండనుకు ఆహ్వానించింది.

సర్ స్టాన్లీ రీడ్ (కన్సర్వేటివు పార్టీ సభ్యుడు) పీరిదివరకు టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికకు సంపాదకులుగా పని చేసిరి. వీరిట్లు చెప్పిరి.

ఇటీవల భారతదేశంలో జరిగిన సంఘటనలు చాలా విపరీతకరమైనవి. కాంగ్రెసు పార్టీవారున్నూ ముస్లింలీగుపార్టీవారున్నూ పరస్పర సఖ్యతతో సమష్టి బాధ్యతతో సంకీర్ణ మంత్రివర్గముగా పనిచేయవలెను. ఈ సమష్టి మంత్రివర్గమువారే రాజ్యాంగ పరిషత్తుకు లాక్షణమును నడిపించవలెను. భవిష్యత్ రాజ్యాంగ విధానమును నిర్ణయించవలెను. అందుకొరకై లండనులో ప్రశాంత పరిస్థితులలో ఉభయపక్షముల నాయకులు సమావేశమై సమాలోచన చేయడం సఖ్యతకు రావడం అవసరం.

భారతదేశానికి ఇదివరలో వచ్చియుండిన పార్లమెంటరీ రాయబార వర్గములో చేరియుండిన నికోల్సునతి యిలా అన్నది:

భారతదేశ స్వాతంత్ర్యప్రదానమునకు కావలసిన యావత్తు ఏర్పాటు సమగ్రంగా చేయవలెననే సంకల్పంతోనే బ్రిటిషువారు యిప్పుడు లండనుకు నాయకులను ఆహ్వానించుచున్నారు.

కన్సర్వేటివు ఇండియా కమిటీలోని మెంబరున్నూ ఇండియానుండివచ్చిన పార్లమెంటరీ రాయబార వర్గములోని సభ్యులను అయిన గడ్ఫ్రేనికోల్సనుగారు ఇలా అన్నారు:

ఇండియాలో బ్రిటిషువారు ఇంతకాలంనుంచిన్నీ భారతదేశ పరిపాలన విషయములోనే బ్రిటిషువారు శ్రద్ధవహించిరిగాని, భారతీయుల రాజకీయకక్షులను గూర్చి శ్రద్ధవహించి యుండలేదు. ఇప్పుడు యీ రాజకీయ కక్షుల సమన్వయము విషయములో మాత్రమే బ్రిటిషువారు శ్రద్ధవహించి దేశపరిపాలనా స్వీకారములలో అశ్రద్ధ వహింపకూడదు. నూతన రాజ్యాంగ విధానమును నిర్ణయించి అధికారమును భారతీయులకు ఒప్పజెప్పుటకు ఏర్పాట్లు జరుగనున్నవి గనుక రాబోవు కొన్ని మాసాలవరకు దేశములో కొంత అలజడిగానే ఉంటుంది. ప్రభుత్వ వర్గమునకు వ్యవహారభారం ఎక్కువై ఒత్తిడి కలుగుతుంది. కనుక ప్రజాశాంతిని కాపాడుటకై దేశములోని ప్రభుత్వవర్గము కట్టుదిట్టముగా ఏర్పడవలెను. అందుకొరకై వైస్రాయియున్నూ వైస్రాయి కార్యనిర్వాహక వర్గ సభ్యులైన భారతీయులును లండనుకువచ్చి బ్రిటిషు మంత్రివర్గముతో కలిసి మాట్లాడవలెను.

నేడు పార్లమెంటులో కార్మికపక్ష సభ్యుడైన వుడ్రోఎయాట్ గారు ప్రశ్న యొక్కటి అడిగినందువల్లనే భారతీయ నాయకులు లండనుకు ఆహ్వానింపబడిరనే విషయము అధికారరీత్యా పార్లమెంటులో ప్రభుత్వసభ్యుడు వెల్లడించెను. వియాట్ గారు ఇదివరలో బ్రిటిషు రాయబారమంత్రివర్గముతో కలిసి ఇండియాకు వచ్చియుండిరి. ఈ ఆహ్వానమునుగూర్చి వియాట్ గారు యిలా అన్నారు. కాంగ్రెసు నాయకులను ముస్లింలీగు నాయకులను యీ ఆహ్వానము సంగీకరించి లండనుకు విచ్చేయుట ప్రయోజనకరము. అనంతర కర్తవ్యమును నిర్ణయించుట కవకాశమేర్పడును.

పత్రికల వ్యాఖ్యలు

భారతదేశపు రాజకీయ వ్యవహార పరిస్థితులనుగూర్చి చర్చించుటకు వైస్రాయి వేవేలు లండనుకు ఆహ్వానింపబడెను. వార్త ఇంగ్లండులోని పత్రికలన్నియు పెద్దతురుముల దీర్ఘక్షిక్షి కలతో ప్రకటించెను.

డెయిలీ మెయిలుపత్రిక యీ క్రింది క్షిక్షి ప్రకటించెను. "విషమపరిస్థితులవిషయమై చర్చించుటకు విమానం మీద వైస్రాయి లండనుకు బ్రయాణమైనట్లు కర్ణరమ్యమైనది"

లండను టైమ్సు

లండను టైమ్సు పత్రిక యిలా వ్రాసింది:—

రాజ్యాంగ పరిషత్తుకు సంబంధించిన పథకములో (ఏ) (బి) (సి) అను మూడు కూటములుగా రాష్ట్రములు విభజింపబడెను. ఆ విధంగా విభజించుటకు రాజ్యాంగ పరిషత్తు పూనుకొనవలెనని నిర్ణయింపబడెను. యీ నిర్ణయమునే రద్దు చేయుటకు కాంగ్రెసుపార్టీ పూనుకొనిశపథము చేయుచున్నది. ఈ రాష్ట్రకూట విభాగము ఉంటేనేగాని, హిందూసంఘ ప్రాబల్యమువల్ల మహమ్మదీయులకు నష్టము లేకుండా గ్యారంటీ చేయబడదు. ఈ రాష్ట్రకూట విభాగమే మహమ్మదీయులకు అంగరక్షవంటిది. కాని యీ అభయము వారికి, లేకుండా చేయుటకు కాంగ్రెసు సంకల్పించుచున్నది. అందువల్ల ముస్లిములీగు ప్రత్యక్ష ప్రతిఘటన సాగిస్తామని బెదరించింది. అందు మీదట దేశంలో మత సంఘ కలహములు సంభవించినవి.

కేంద్ర ప్రభుత్వవర్గములో చేరిన లీగు పార్టీవారు తమకు అడ్డుతగులుచున్నారని కాంగ్రెసుపార్టీ భావించుచున్నది. కాంగ్రెసుపార్టీవారు చలాయించుచున్న అధికారమునకు తాము ఏ విధముగాను ఎదురు చెప్పలేకుండా ఉన్నామని లీగు పార్టీ భావించుచున్నది. అందువల్ల ఒక పార్టీవారిని పై అధికారములను చలాయించేటందుకు ఇంకో పార్టీవారిని అధికార సంపన్నులుగా చేయుటతగదు. అందు మూలంగా యీ వ్యవహార పరిస్థితిని సర్దుబాటు చేయవలెను. హిందువులు మహమ్మదీయులు కలిసి ఒక సమాధానమునకు రావలెను. అందుకొరకై లండనుకు ఉభయపక్షముల వారునూ ఆహ్వానింపబడిరి.

యార్కుషైర్ పోస్టు అనే పత్రిక ఇలా వ్రాసింది:—

డిసెంబరు 9 తే ప్రారంభంకానున్న రాజ్యాంగ పరిషత్తులో ముస్లిములీగు వాళ్లూనజాలదని జిన్నా ప్రకటించాడు. ఈ ప్రతిష్టంభనమును తొలగించకపోతే, దేశంలో అరాజకం, అంతర్యుద్ధం ప్రబలం కాగలవు. ఇట్టి విద్వేషములను తొలగించనియెడల భారతదేశానికి సంపూర్ణ స్వపరిపాలనము సిద్ధింపదు. కనుక ఉభయులను జరూరుగా సమాధానమార్గము లోనికి తీసికొనిరావాలి.

మాంచెస్టరు గార్డియనుపత్రిక యిలా వ్రాసింది:

ఈ ఆహ్వానమును స్వీకరించి లండనుకు ఉభయపార్టీ నాయకులు రావడంవల్ల వారికి కలిగే ప్రతిష్టాభంగమేమీ లేదు. ప్రస్తుతం భారతదేశంలో ఏర్పడిన పరస్పర రోషావేశములను నిగ్రహించి శాంతింపజేయుటకై పరస్పర సమాధానమును చేకూర్చునియెడల ప్రజలు అపారమైన సంతోషము పాలుకాగలరు. ఇందుకు మిత్రభావంతో బ్రిటిషువారు పూనుకొని ఉభయులకు సమాధానమును కలుగజేయవచ్చును.

అమెరికను పత్రికలలో కూడా యీ ఆహ్వానమునుగూర్చిన వార్త పెద్దక్షరాలతో ముద్రింపబడెను.

న్యూయార్కుటైమ్సు పత్రికలోను హెరాల్డు ట్రిబ్యూనులోను చాల దీర్ఘంగా యీ వార్తలు విపులంగా ప్రకటింపబడెను.

విజయలక్ష్మీపండిటుకు నికోల్సు తుమాపణ

సంయుక్తరాజ్యపుహోసభలో దక్షిణాఫ్రికా భారతీయులకు జరుగుచున్న అక్రమములనుగూర్చి భారతదేశ ప్రభుత్వము ఫిర్యాదు చేయగా ఆవిషయమై చర్చింపబడెను. ఆ సందర్భములో నికోల్సుగారు మాట్లాడుచు ఈ ఫిర్యాదుచేసినవారు ఎంత అబద్ధీకులో వీరుచెప్పిన విషయాలు అంతటి అసత్యములని సభలో అన్నారు. భారతదేశ ప్రతినిధివర్గమునకు ఆ సభలో నాయకత్వం వహించిన శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ గారు అంతి అమర్యాదగా మాట్లాడినందుకు సభలో చీవాట్లుపెట్టిరి. నికోల్సుగారు విజయలక్ష్మీపండిట్ గారిని వేడుకొని క్షమాపణ కోరిరని అమెరికాలో హెరాల్డు ట్రిబ్యూనుపత్రిక ప్రకటించింది.

అబ్బాయి! నీకు గొప్ప సంగతి కావాలెనా? రెండడాలకు లిటిల్ వుమ్సు ఫుట్‌బాల్ పూల్సు వారు ప్రతి వారము నీకు పెద్దకొక్కపు బహుమానము యిస్తారు. కూపనులకు బొంబాయి, పరేల్, పరేల్ హౌస్‌లోని, ఆర్. ఎం. డి. సి. కి వ్రాయుము.

వాపాలక్సు ల్యాంపులు.
నమ్మకమైన నిర్మాణ సౌష్ఠవము గలవి. బ్రిటిషురకము. చక్కని కాంతితో వెలిగే లాంతరు. గాలిలోను, తుపానులోను, వెలిగి, నీటికి తడిసినా ఆరిపోక, యింటా, బైట ఉపయోగపడును.
RADHA KANTO DOSS & SONS LTD.,
211, Old China Bazar Street. Calcutta.

అమ్మకము

విశాఖపట్నములో అల్లిపురము

వార్డులో వాల్తేరు రైల్వే స్టేషనువద్ద సర్వే 1114/1 నెంబరులో యిండ్ల నిమిత్తము నివేశనములు సరసమైన ధరకు కొని క్రయింపబడును. సదరు స్థలములు తాలూకు ప్లాను శ్రీ చెమిడువగైరా యెస్టేట్ల దివానుగారి ఆఫీసు, అనకాపల్లిలోను, శ్రీ ఆచంట బాపిరాజు పంతులు, బి. ఏ., ల్యాండు ఏజంటు విశాఖపట్నములోను ఉంచబడినవి. కలయువారు దివానుగారిని అనకాపల్లిలోగాని, ఏజంటుగారిని విశాఖపట్నములోగాని శ్రీ హుజూరు ఆమీనుగారి ద్వారా గాని కలుసుకొనవచ్చును. లేదా కొనదలచుకొన్నవారు వారి ఉద్దేశము ఉత్తరము ద్వారా తెలియపరిచినయెడల అది రిజిష్టరీ చేయబడును.

A. Bhaskara Rao,
దివాను, చెమిడువగైరా యెస్టేట్లు, అనకాపల్లి.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

శీకాయ సప్లై చేయుటకు టెండరు

1947 జనవరి, ఫిబ్రవరి మాసములలో 80 టన్నుల శీకాయ సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలుచేసి, కవరుమీద, "GS/OR/252 of November 1946" అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పార్కు టౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద కాపీకి రు 1/-వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మణియార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యావత్తు, రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ అడ్రెసుకే పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదును పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే అఫీషియల్ రశీదును చూపించి, దినవసంతకముదారుని ఆఫీసులో టెండరు ఫారము, సరుకు సప్లయికి సంబంధించిన షరతులు నిబంధనలు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన టెండర్లను తీసుకొను ఆఖరు తేది 20—12—46 సాయంత్రము 3 గంటలు.

Park Town, Madras. 25—11—46. | Dy. General Manager (Grain shops)

డాక్టరు నారుకు బహిరంగ ఉత్తరము

శ్రీ వి. వి. పిళ్లై, గోడౌన్ వీధి, మద్రాసు వ్రాయునది:— పది సంవత్సరములుగ నేను జీవశక్తిలేక నరముల దౌర్బల్యమువల్ల కష్టపడుచుంటిని. అనేక వైద్యులవద్ద మందు తీసుకొన్నాను గాని ఉపయోగము లేకపోయెను. అనుభవముగల నా స్నేహితుడు

ఒకడు డా॥ నారు వద్దకు పంపెను. అతనివద్ద మందు వాడితిని. ఇపుడు పూర్తిగ తృప్తి గలిగించెను. డా॥ నారుకు నా కృతజ్ఞతను మాటలలో తెలుపుట అసాధ్యము. వ్యాధిగల నా స్నేహితులందరు నా ప్రాణములను కాపాడిన డా॥ నారు వద్దకు వెళ్లుట యుక్తమని తెలియచేయుచున్నాను.

వీర్యము, జీవశక్తి, నరముల దౌర్బల్యమునకు, శ్వేతము, నిశ్శక్తత, యింకను అనేక స్త్రీపురుషవ్యాధులను నయముచేయుదును.

డా॥ నారు,
సెక్సాలజిస్టు, నారు హాస్పిటల్,
24, బ్రాడ్వే, మదరాసు.

ఉదయం 8 మొదలు 12 గంటలవరకు, సా. 4 మొదలు 7 గంటలవరకు. ఆదివారం, శెలవరోజులలో 8—12 వరకు. సాయంత్రము మూసివేయబడును.—రహస్యమైన చికిత్స—జవాబు వ్రాయుటకు స్టాంపు పంపవలెను.

అత్యుత్తమైన రకము! సౌఖ్యకర!
విప్పు పెట్టెలు
మంచి కమనుతో "స్టాండర్డు" మరియు "వా" బ్రాండు విప్పుపెట్టెలు చౌకధరలలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు:
STANDARD MATCH INDUSTRIES LTD.,
MYSORE.

కుష్ఠు బొల్లి
వగైరా మేహమచ్చలు, పెగ, నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాదిలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

సరాల బలహీనతమూలంగా
మీ ఆరోగ్యానందాలకు
ప్రమాదం కలగనివ్వకూడద

సరాల బలహీనతమూలంగా మీరు దిగులు చెంది, చికాకుపడుతూ ఆనందానికి దూరులై వున్నప్పుడు. మీరు నిర్లక్ష్యం చేయక, వెంటనే సరాలకు పుష్టికలిగించే మార్గం ఆలోచించుకోవాలి. సరాలు నాటం తట్ట అవే సద్దుకోలేవు. వాటికి పోషణ నొసగే వస్తువు కడుపులో వడాలి.

సరాల పోషణనిమిత్తం లభ్యమైన ఒక కప్పు "ఓవల్‌టిన్"ను నిత్యం మీరు సేవించండి. అది మీ సరాలనేకాక, మెదడును, శరీరాన్నీ ఆరోగ్యస్థితిలోవుండగల పోషణ పదార్థాలను కలిగివున్నది. "ఓవల్‌టిన్" మంచి బార్లీ మాల్టోతోను, మీగడ తీసిన ఆవుపాలతోను, ప్రకృతిసిద్ధమైన విటమిన్లతోను, శరీరారోగ్యానికి, బలానికి ముఖ్యావసరమైన ఇతర వస్తువులతోను తయారైన సమగ్రమైన ఆహారం.

ప్రగాఢ నిద్రకూడా సరాలకు ముఖ్యావసరం. రాత్రి నిద్రించేముందు ఒక కప్పు "ఓవల్‌టిన్" సేవిస్తే, హాయిగా నిద్ర వస్తుంది. ఉదయం లేచినప్పుడు, మీకు ఉత్సాహంగా వుంటుంది. దీనిని తప్ప, ఇతర పానీయాలు ఉపయోగించవద్దు.

'ఓవల్‌టిన్'
'OVALTINE బలము నొసంగు ఆహార పానీయము'

అందరు కొనుగోలుచేయగలరు. స్టోర్లలోను అమ్మబడుతున్నది
డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహమ్సు (కెమింగ్ లిమిటెడ్) (ఇండియా) లిమిటెడ్, 16, క్యాంక్ స్ట్రీట్, బొంబాయి, కలకత్తా, కరాచీ, మద్రాసు, రంగూనులలో కూడా.

ఓవల్‌టిన్ తాజాసరుకు క్రమబద్ధతలో విస్తరిస్తూవుంటుంది. గవర్నమెంటువారు సీలింగ్ ధరలను నిర్ణయించారు. అంతకంటె హెచ్చు కెల్లింపబడదు.

మానవుని బాధను ఉపశమింపచేస్తూ, రోగిష్టి మంచాలను పీలైనంత సుఖదాయకములనుచేస్తూ, రబ్బరుతో చేయబడిన మా ఆస్పత్రి పరికరములు ఇండియా అంతటా, సేవ చేయుచున్నవి.

రబ్బరు గుడ్డ,
వేన్నీళ్ల సంచులు,
మంచుగడ్డ సంచులు,
గాలిపరుపులు,
గాలికూషనులు,
గాలిమెత్తలు వగైరా.

బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు (1940) లిమిటెడ్,
కలకత్తా - నాగపూర్ - బొంబాయి.
హెడ్డాఫీసు: 82, డియేటర్ రోడు, కలకత్తా.

అల్పాహారమునకు మారుగ
మైలోనువాడుడు

ప్రతిదినము ఒకటిరెండు పర్యాయములు నాలుగో "మైలో"ను పిల్లలకు వాడిన ఉష్ణప్రదేశములోని వారికి కావలసిన అధికశక్తిని చేకూర్చును. సమృద్ధిగల ఆహారములు మొదలగు వాటితో కూడుకొని పిల్లలకు రుచికరముగా వాడుట కలిగిన

MILO

బలవర్ధకాహారమైన "మైలో"ను వాడుడు. "నేస్లే" కంపెనివారిది

A NESTLÉ PRODUCT

ప్రకటన

పశువులమైనవారికి, బిళ్ళలక్క కావలసినవారు యీ క్రింది వారినుండి పట్టా పుచ్చుకోవలెను. ఎస్. వి. రాజు ఇన్లాండ్ అండ్ ప్రొడ్యూస్ బ్రోకర్, విజయనగరం, బి. ఎన్. రైల్వే

వేలము అమ్మకము

మద్రాసు ఏ. సి. సెంట్రల్ వీధిలోని ముర్రే అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు, ట్రిప్లికేన్, హాస్పిటల్ ఆవరణలోని, అలంగతపిళ్లైతోటలోని నెం. 4/17-1, 2 & 3, 5/17 & 6/17-1 2 & 3 పాత్రలు యిల్లు సదరు ఆఫీసులో 3-12-46 మంగళవారము సాయంత్రం 5 గం॥ లకు వేలములో అమ్మబడును.

కావలెను

మద్రాసు లెజిస్లేచరులో తెనుగు ఉపన్యాసములు వ్రాయుటకు ఒక పార్టుటైం కావలెను. అభ్యర్థులు మద్రాసు గవర్నమెంటు టెక్నికలు పరీక్షలలో, తెలుగు పార్టుహ్యాండు హయ్యర్ గ్రేడు పాసయి, ఇంగ్లీషు లేక తెలుగు టైపురైటింగులో హయ్యర్ గ్రేడు పాసై యుండవలెను. ఉద్యోగము శాశ్వతికముగా ఒక సంవత్సరము వరకు వుండును.

జీతము రూ. 100-10/2-160-15/2-220 స్కేలులో రూ. 100/- యివ్వబడును. 1946 డిసెంబరు 20వ తేదీలోగా, మద్రాసు, ఫోర్టుసెంటుర్జి, లోని మద్రాసు లెజిస్లేచరు సెక్రటరీగారికి, దరఖాస్తులు చేరవలయును.

మిల్లువస్త్రాల రేషను

కమిషనరు సమాధానం

మిల్లువస్త్రాల రేషను మనిషికి 5 గజాలు బిడ్డలకు 2 గజాలు చొప్పున్నానికి నిర్ణయించినందున కలిగిన విమర్శకు బదులుగా రాష్ట్రీయ టెక్స్టయిలు కమిషనరు యీ దిగువరీతి ప్రకటించారు:—

బొంబాయినుండి మిల్లువస్త్రాలకోటా ప్రతి నెల సరిగా వచ్చుట అసంభవం. అట్లా వచ్చినాకూడా యీ రాష్ట్రంలో ప్రతి ఒకరికి ఏడాదికి 4 2/10 గజములవంతునే సరిపోవును. అందుచే అందరికి పెద్దవారికి 5 గజ, పిల్లలకు 2 గజ సరిసమానంగా పంచడానికి టెక్స్టయిలు కంట్రోలు శాఖవారు ఏర్పాటు చేయగలరు. ఆ విషయం ప్రభుత్వంవారు ప్రకటించిరి అంతకు మించి యివ్వలేరు.

రేషను విధానంలో కుటుంబ అంతా ఒకటిగా ఎంచబడును. కనక ప్రతికుటుంబంవారు ఎడాది రేషనులో అందరికీకలిపి యుండు గజాలలో సగంభాగం ఆరునెలల కోసారి కొనుక్కోవాలి. ధోవతులు, చీరలు ఏవి ఎప్పుడు దొరికిన అవికొనాలి. కన్న ఎక్కువ గజాలుగల చీరలు మన్నగునని కొనుటకు, కుటుంబంలో యితరులు తమ వంతు త్యాగం చేయాలి. బొంబాయినుండి సరిగా రానందున, అందరూ కోరే చీరలు పంచలు ఎక్కువ ఉత్పత్తి కానందున ఫలానిరకం బట్టరేషనులో యివ్వగలమని చెప్పవీలులేకున్నది.

"ఉన్న కొద్దిపాటి సరకు అందరికి సరిసమానంగా, ఏ ఒక్క కుటుంబము ఎక్కువ తీసుకోడానికి వీలులేకుండా పంచుటయే రేషను విధానం యొక్క ప్రయోజనము.

"చేనుగ్గాలవస్త్రాలు యీ రాష్ట్రి ప్రజల కనకూలమయినవి తగినన్ని తయారగుచున్నందున, ఆ వస్త్రాల పంపకం కంట్రోలు చేయనవసరం లేదు. చేనుగ్గాల వస్త్రాల ధరలు సరసంగా తక్కువగా నుండేటట్లు పోరాక స్కీము ప్రభుత్వమువారు యోచించుచున్నారు. ఈ విషయమున రాష్ట్రీయ వస్త్ర సహకార సంఘమువారు అవుడే తమ శిఫార్సులు చేసియున్నారు.

స్కీము డిశంబరు 2వ తేదీన నూలు సహకార సంఘ సభానంతరం రూపకము దాల్చును."

చెన్నపురి ఆంధ్రమహాసభ

బాడ్జింటన్ పందెములు

మద్రాసు, నవంబరు 28: చెన్నపురి ఆంధ్రమహాసభవారు జరుపదలచియున్న బాడ్మింటన్ పందెములకు దరఖాస్తులు డిశంబరు 4వ తేదీ సా॥ 6 గంటలవరకు అందుకోబడును. ఈ పందెములలో అయిదుగురి ఆటలు డిశంబరు 14వ తేదీని, డబుల్సు ఆటలు డిశంబరు 23వ తేదీని ప్రారంభమగును. స్త్రీల డబుల్సు, అయిదుగురి ఆటలు డిశంబరు 20వ తేదీ ప్రారంభమగును.

శ్రీయుతులు అనుగ్రహం (పెల్లిగాప్పు) రాజగోపాల్ (తిరుచినాపల్లి, నాగేశ్వరరావు) (పెద్దన్న) మచిలీపట్నం పిచ్చయ్య (తెనాలి) దొరస్వామిశెట్టియం. ఆర్. నారాయణస్వామి అయ్యర్ కందస్వామి, తిరమణి, వెంకట, చంద్రశేఖరన్ (మదరాసు) శంబంధం (వేలూరు) వీరాస్వామిచెట్టి (పాండిచేరి) తదితరులు పందెములలో పాల్గొంటారు.

యావజ్జీవ శిక్ష రద్దు

మదరాసు, నవంబర్ 28: కడపజిల్లా తళపనూరు అనే గ్రామంలో 1-2-46 వ తేదీని గంగిరెడిగారి చిన్నవాగేరు అనునతని కత్తితోపొడిచిచంపిన నేరానికై పట్టి గంగిరెడ్డి, ఉప్పర సుబ్బయ్య ఏ. ఓంపన్న, రామన్న అనువారికి కడపసెషన్సు జడ్జి యావజ్జీవ శిక్ష విధించియుండెను. మదరాసు హైకోర్టు న్యాయమూర్తులు హాట్వెల్ కృష్ణస్వామి అయ్యర్‌గార్లు యీకేసు అపీలును విని నేరం మాదిన ప్రత్యక్ష సాక్షులపేర్లు మొట్టమొదటి పిర్యాదు పత్రంలో లేకపోవడము అనుమానానికి తావొసగుచున్నదని అభిప్రాయం తెలుపుతూ ముద్దాయిలను విడుదల చేసినట్లు తీర్పు యిచ్చారు.

రాష్ట్రపతి కృష్ణానీ రాక

డిశంబరు 15 ప్రదర్శన ప్రారంభం

మదరాసు, నవంబరు 29: కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య జె. బి. కృష్ణానిగారు డిశంబరులో మదరాసు వత్తురని అధికారరీత్యా తెలియుచున్నది. డిశంబరు 15 తేదీన కాంగ్రెసు ప్రదర్శన ప్రారంభోత్సవంవారు జరుపెదరు. నగరంలో నన్నవిధజాతీయ సంస్థలు వారికి సన్మానపత్రము లొసంగ నున్నవి. ఆహ్వానసంఘం ఏర్పడినది. కృపాలనీ సన్మానసభ ప్రకాశంగారి అధ్యక్షతనను జరుగును.

హరిజనులనుగూడా

లండన్ పిలవవలసింది

గౌ॥ కూర్మయ్యగారి ప్రకటన

చెన్నపురి, నవంబరు 28: మన్నింలతర్వాత పెద్దమైనారిటీ అయిన హరిజనులను లండనుకు పిలవవలసినదిగా బ్రిటిషు వైఖరికి అసమ్మతి తెలుపుతూ మద్రాసుప్రచారమంత్రి గౌ॥ వేముల కూర్మయ్యగారు ప్రకటనచేస్తున్నారు. తాము కాంగ్రెసు అండమండి స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నామన్న అభిప్రాయంతో బ్రిటిషువారు తమను ఆహ్వానించియుండకపోవచ్చునని, లండను వెళ్లాలని తాము ఉబలాట పడటం లేదనీ, తమకన్న చిన్నమైనారిటీ అయిన సిఖ్కులను పిలచి తమను పిలవక పోటానికి వారివెనకను ప్రకటించారు. ప్రపంచంలో ఏశక్తికూడా—బ్రిటిషువారితో సహా హరిజనుల పురోగమనాన్ని ఆపలేరని కూర్మయ్యగారు ప్రకటించారు.

స్త్రీలకు ఆస్తిచట్టం

మదరాసుప్రభుత్వం బిల్లు

మదరాసు ప్రభుత్వంవారు హిందూ స్త్రీలకు ఆస్తిహక్కులచట్టం పరిరక్షించుటకు జనవరి శాసనశాలలో ప్రవేశపెట్టదలచిన బిల్లు యీవారం గజిటులో ప్రకటించబడింది. దాని కారణోద్దేశములు యీరీతి తెలుపబడినవి:—

1937 సం॥ రపు హిందూస్త్రీల ఆస్తి హక్కుచట్టం 1938 లో కేంద్రచట్టం నెం. 11తో సవరింపబడిన ప్రకారం హిందూవితంతువులకు తమభర్తలు వీలు రాయకుండా చనిపోయినచో అతని ఆస్తియందు కుమారుడితో సరిసమానమైనవంతును, సవత్తి కుటుంబంలోనుండే తనభర్త కెంతవంతు వచ్చునో అంతవంతును ఇచ్చుచున్నది.

"ఆచట్టం ప్రకటింపబడేసరికి 1935 ఇండియాచట్టము అమలునకు వచ్చింది. దానిప్రకారం వ్యవసాయ భూములు రాష్ట్రీయ ప్రభుత్వ నిర్వహణాంశంగా నిర్ణయింపబడింది కనక 1937 చట్టంలో పేర్కొనబడిన ఆస్తిలో వ్యవసాయ పొలాలు చేరకలేదు. అందుచే పదరు చట్టం యొక్క ఉద్దేశం చెడింది. వ్యవసాయ భూముల ఆస్తులకోరీతిగను, యితర ఆస్తులకు యింకోరీతిగను ఆస్తి వారసత్వపు నిబంధనలుండుట సరియైన పద్ధతికాదు. బొంబాయి, బీహారు సం॥ రాష్ట్రము లందపుడే యీ స్త్రీల ఆస్తిచట్టం వ్యవసాయపు భూములకు గూడ వర్తించునట్టి చట్టములు చేయబడినవి. కనక యీ రాష్ట్రంలో గూడ యీ లోపం సవరించుట కీ బిల్లు ఉద్దేశింపబడింది.

ఈ బిల్లు శాసన మయేలోగా చనిపోవువారి ఆస్తులకు యీ చట్టం వర్తించును. బిల్లు ప్యాసయిన వెంటనే రాష్ట్రమంతటా అమలునకు వచ్చును.

చీరాల విద్యార్థుల గలభా

మరికొన్ని వివరాలు

25వ తేదీన చీరాల స్టేషన్ వద్ద అవూరి విద్యార్థులు చేసిన గలభా విషయమై మా విలేఖరి వ్రాసిన మరికొన్ని వివరాలు ఈదిగువ ప్రకటించడమైనది.

ఆరోజు సాయంకాలం 6 గంటలకు మల్లీకొందరు విద్యార్థులూ, ఇతరజనం స్టేషన్ వద్ద గుంపుగాచేరి, స్టేషన్ మీదికి విడవకుండా ఒకగంటసేపు రాళ్ళురువ్వారు. టిక్కట్లు ఇవ్వడం నిలచిపోయింది. కొందరు పోలీసులకూ, ప్రయాణీకులకూ, సబ్ ఇన్‌స్పెక్టరుకూ గాయాలు తగిలాయి. స్టేషన్ రికార్డులు కొన్ని తగులపెట్టారు. పోలీసులువచ్చి లాఠీచార్జి చేస్తామని భయపెట్టంగా గుంపు చెదరిపోయింది. పరిస్థితి శాంతించింది. రిజర్వు పోలీసులను రప్పించారు. రైల్వేపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 29:

వేరుసెనగ: (531 పౌ॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిక్ (సీల్స్ టాక్సుతోసహా) కప్పు ఆఫీసు వెల 88-0-0, 92-0-0 బజారువెల 97-0-0.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌ॥ గలది.) 1-కి చెక్కురకం స్టాకులేదు. ఎస్టేట్లర్ (సీల్స్ టాక్సుతో సహా) మదరాసు, 239-0-0 240-0-0 కంట్రోల్ ధర. తెంకాయనూనె 88 పౌ॥ గల డబ్బా 41-0-9 అమ్మడం మిల్ డిలివరి ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌ॥ లం కలది 280-0-0, చక్కెర: ఉయ్యూరు "హాస్పెట" 65-4-6, ప్యారీ. 63-5-6 హట్సా 63-8-0.

జంగారు- వండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పదరను 1 కి ఎడ్వర్డుబొమ్మ వెల 66 0 0 పెట్లాబంగారు తులం 98 4-0 మూసబంగారు 97 0-0 సిమ వండి తులము 100 కి (రెడి) 136 0-0 తులం వండి 1 కి 1-7-0.

తెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

టీ సప్లైచేయుటకు తెండరు

1947 జనవరి, ఫిబ్రవరి మాసములలో 90,000 పౌనుల టీ సప్లయి చేయుటకు తెండర్లు కోరబడుచున్నవి. తెండర్ల నమూనా చేసి, కవరుమీద "GS/OR/52 of November 1946"అని వ్రాసి పంపవలెను

తెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను మద్రాసు, పార్కుటౌన్ రైల్వే సేల్-మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద కాపీకి రు 1/- వంతున చెల్లించి తెండరు ఫారములు తీసికొనవచ్చును. తెండరు ఫారము ఖరీదుక్రింద పంపే మణియార్డరు, పోస్టల్ ఆర్డరుమీద సేల్స్ సేల్-మాస్టర్ అండ్ కాషియర్ అడ్రసుకు పంపవలెను.—

తెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదును సేల్-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే అఫీషియల్ రసీదును చూపించి, దిగువసంతకముదారుని ఆఫీసులో తెండరుఫారము, సరుకు సప్లయికి సంబంధించిన షరతులు నిబంధనలు పొందవచ్చును. తెండరుఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. తెండరుఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన తెండర్లను తీసుకొను ఆఖరు తేదీ 20—12—46 సాయంత్రము 3 గంటలు.

Madras 26—11—46 } Dy. GENERAL MANAGER, (Grain Shops,)

హోం ప్రింటింగు పాకెట్ ప్రెస్సు

పేర్లు, అడ్రెసులు, పుస్తకాలు, కరపత్రాలు, ప్రోగ్రాములు దీని సహాయంతో అచ్చువేసుకొనవచ్చును. ప్రతి ఇంట్లో వుండవలెను. ఖరీదు నెం.11 రు 2/8/-లు; నెం.12 రు 3/-లు; నెం.14 రు 4/-పైచిలు రు 6/8/-క్రేవ్రమైనది రు 7/8/- లు; ప్యాకింగు పోస్టేజి 14 అణాలు. ప్రతి ఆర్డరుతో ఒక ఫ్యాన్సీ బొమ్మల చేతగడియారం, ఒకలైటు, ఉచితం

VICTORIA WATCH CO.,
Post Box No. 12216, Calcutta

బొగ్గువేయువాడు

పారలనిండ బొగ్గుతో ఫ్యాక్టరీలలోని కొలిమికి గాని, ఆవిరియంత్రములోని బాయిలరుకు గాని బొగ్గువేయు బొగ్గుపనివానిని మీరు ఎప్పుడైనను చూచినారా? అతడు కష్టించి పనిచేయును. కాని అతని కష్టము, చెమట వృథాగావు. కర్మాగారములు, రవాణాలు ఎల్లప్పుడు సాగునట్లు చేయుటలో ఇతడు ఒక ముఖ్య అవసరమైన అంగము.

అదేవిధముగా జీవిత చక్రము కూడా ముఖ్య అవసరమైన అంగములను కలిగియున్నది. వాటిలో ఆరోగ్యము, ఆరోగ్యశాస్త్రము ఒకటి. మనిషికి పరిశుభ్రతనేర్పి, మనిషిని రోగములను పారదోలు పాత్రము హమామ్ ధరించును.



HAMAM
India's Favourite soap
హమామ్

భారతదేశపుజనులకు మక్కువయైన సబ్బు.

లంకో పేర్సు డిపార్టుమెంటు 19-ఎ, వాణియర్ వీధి, పోస్టు బాక్సు నెం. 31, మదరాసు.

A TATA PRODUCT

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమి॥

డి. డి. టి. తో
మంచి ఫలితములను పొందు విధము

★

1 క్రిమి నాశనమునకు డి.డి.టి. ని ప్రవేశ పెట్టుటకు మూలపురుషుడగు కె. ఆర్. గైగి తెల్పిన విధముగా తయారుచేయబడిన న్యూసిడ్ పౌడరులో నూటికి 10 వంతులు డి.డి.టి గలదు ఆసుపత్రులలోను, పాఠశాలలలోను ఉపయోగించుటకు అనుకూలముగా న్యూసిడ్ పౌడరు అన్ని మంచి స్టోరుల యందును 2 పౌన్సులు, ½ పౌను లేక 1 పౌను డబ్బాలు దొరకును. 28 పౌనుల డబ్బాలు ఆస్పత్రులకు, పాఠశాలలకు యితర సంస్థలకును దొరకును.

2 వంట శాలలలోను, పురుగులు చేరుతదితర తావులలోను న్యూసిడ్ పౌడరును విరివిగా చల్లవలయును. విస్పష్టతముగా అనేకమార్లు ఉపయోగించుట కంటే, ఒకే పర్యాయము మేడలో అన్ని గదులయందును పూర్తిగా చల్లుట మంచిది. ఇట్లు సరియగు పద్ధతిలో పౌడరును చల్లి కొద్ది రోజులుంచినచో బొద్దంకులు, ఈగలు, చీమలు, దోమలు, నల్లులు మొదలగు కీటకములు చేరకయుండును. అవసర మయినచో పౌడరును తిరిగి ఉపయోగించ వచ్చును.

న్యూసిడ్

పౌడరును వాడుడు మరియు దానిని సక్రమముగా ఉపయోగించుడ

గైగి ఇన్సెక్టిసైడ్స్ లిమిటెడ్ — నెవిల్లె హౌస్, ఎక్స్ రోడ్డు, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి.

DJK. 8313

దక్షిణ యిండియాలో డిస్ట్రిబ్యూటర్సు:
మెసర్సు అడినకో అండ్ కో, లిమిటెడ్., మౌంట్ రోడ్, మద్రాసు.

UTILITY-SET
Rs. 35/-
"CREMONIE" FOLDING CHAIR
Rs. 90/- per doz.
"Lumina impregnated"

The purchasers realise from commencement to conclusion it is their view "Chellradh" tries to maintain.

The defective part of the line was overcome, Methodically, Patiently, and diligently.

CHELLRADH & Co.,
'Longview" WHITEFIELD.

నాణ్యమైన సన్నూలూ అల్లికదారములు.



గుణమునకూ, నమ్మకమునకూ అరశతాబ్దముపైబడి అఖిలభారత ప్రాతిపొందియున్న "ఖటావ్" నూలులు, దారములు మీకు పూచీగా తృప్తి నివ్వగలవు.

నూలు: సింగిల్ కౌంట్సు 60 నుండి 150వరకు బూడిదరంగువి, తెలుపు చేసినవి. డబుల్ కౌంట్సు 2/140 వరకు బూడిదరంగువి, తెలుపు చేసినవి, మెర్సిరైజ్ చేసినవి.

అల్లికదారములు 4 మొదలు 6 పేటల దారములు. బూడిదరంగువి, తెలుపు చేసినవి, రంగు వేయబడినవి, మెర్సిరైజ్ చేసినవి.

ఖటావ్
నాణ్యమునకు పెట్టినదిపేరు

ఖటావ్ మెకంజీ స్పిన్నింగ్ అండ్ వీవింగు కంపెనీ లిమిటెడ్,
మిల్లు: బైకుల్లా, బొంబాయి.
ఆఫీసు: లక్ష్మీ బిల్డింగ్సు, బెలార్డు పీర్, ఫోర్టు, బొంబాయి.

GOVERNMENT OF INDIA
DISPOSALS
(SECTION ECS OF 3rd CATALOGUE)

Following types of stores are available for sale:

Electrical Machinery and Plant: Motors and Generators Transformers and related equipment; Distribution and Control Apparatus, Batteries and Cells; Other electric appliances, including Refrigeration, Heating and Lighting equipment and fittings

Electrical Wire, Cable and Fittings: Electric Wire—(a) Domestic System (b) Transmission System; Electric Cables; Electric Fittings—(a) Domestic including lamps and fans (b) Transmission System

Bolts, Nuts, Rivets and Washers: Screws, etc.; Split Pins, etc

Radio Equipment Transmitters; Radio Parts excepting valves, Radio Valves, Radio Testing Sets; etc.

Searchlights, Floodlights and Signalling Lamps.

Full details giving description and condition of stores, quantity, location, etc and the method of tendering are contained in Section ECS of the Third Catalogue which is available at Rs. 2/- on or about 20th November, 1946, from the addresses given below:

A. Regional Commissioner (Disposals) at
BOMBAY Mercantile Chambers, Graham Road, Ballard Estate.
CALCUTTA - 6, Esplanade East.
LAHORE - G P O Square, The Mall
CAWNPORE-15/159, Civil Lines.

B. Dy. Regional Commissioner (Disposals) at
KARACHI - Variawa Building, McLeod Road.
MADRAS - United India Life Building, Esplanade.

C. All important Chambers of Commerce and Trade Associations.

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order

NOTE Watch for further announcement regarding Section ECS of Fourth Catalogue which will contain a further list of stores available for disposal.

DGD AC 158

ISSUED BY THE DIRECTORATE GENERAL OF DISPOSALS, DEPARTMENT OF INDUSTRIES & SUPPLIES, NEW DELHI

1 సిగరెట్టు
ఒకటికి ఒక కానీ

Bears' ELEPHANT CIGARETTES

ఒకసారి వాడి అవి యెంత మంచివో చూడుడు

THOMAS BEAR & SONS. LONDON

6/29

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street. Madras.